
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక

epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 220 | బుధవారం 25-03-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-




## దక్షిణాది రాష్ట్రాలు పోరాటానికి

# సిద్ధం కావాలి


### డీలిమిటేషన్‌లో కేంద్రం తీవ్ర వివక్ష

- 50 శాతం సీట్ల పెంపు ఏ ప్రాతిపదికన చేస్తారు?
- మన విదేశాంగ విధానం ఆందోళనకరం
- ట్రంప్‌తో మాట్లాడి యుద్ధాని నివారించండి
- ప్రధాని మోడీకి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- ఢిల్లీలో ఓ మీడియా సంస్థతో పలు విషయాలు వెల్లడి




హైదరాబాద్

నియోజకవర్గాల పునర్విభజనలో తీవ్ర అన్యాయం జరుగుతున్న నేపథ్యం లో దక్షిణాది రాష్ట్రాలు పోరాటానికి సిద్ధం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఢిల్లీలో ఒక ప్రయివేటు టీవీ ఛానల్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇప్పుడు ఎంపీ స్థానాల్లో ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య ఎంత అంతరం ఉందో అంతే స్థాయిలో సీట్ల పెంపు జరగాలని డిమాండ్ చేశారు. 50 శాతం సీట్ల పెంపు అనేది ఫైనల్ బుల్లెట్ అనీ, ఏ లెక్క ప్రకారం ఆ పెంపు జరుగుతున్నదని ప్రశ్నించారు. ఇప్పటికే కేంద్రంలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తక్కువగా ఉందని తెలిపారు. మోడీ అధికారంలోకి వచ్చాక బీజేపీ అగ్రనేత వెంకయ్యనాయుడిని ఢిల్లీ నుంచి ఖాళీ చేయించారని గుర్తుచేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్ల ై -మిగతా 2 లో



## ఇరాన్‌తో యుద్ధం వేళ
# మోదీకి ట్రంప్ ఫోన్..

- హార్ముజ్ జలసంధిని తెరవడం చాలా అవసరమని ఇరువురు నేతలు అభిప్రాయం
- ఉద్రిక్తతలు తగ్గించేందుకు, శాంతి స్థాపనకు ఇండియా ఎప్పుడూ మద్దతుగా ఉంటుందన్న మోదీ
- హార్ముజ్ జలసంధి సహా కీలక అంశాలపై చర్చ

న్యూఢిల్లీ

ఇరాన్‌తో యుద్ధం జరుగుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. భారత ప్రధాని నరేంద్ర మోదీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫోన్ చేశారు. ఇరాన్ యుద్ధం సహా పశ్చిమాసియా పరిస్థితులు, హార్ముజ్ జలసంధి వంటి అంశాలపై చర్చలు జరిపారు. ఈ విషయాన్ని మంగళవారం ఇటు ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో పేర్కొనగా, అటు అమెరికా తరపున ఇండియాలో అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు.ప్రస్తుత పరిస్థితుల్లో హార్ముజ్ జలసంధిని తెరవడం చాలా అవసరమని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. -మిగతా 2 లో



## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌కు
# బాంబు బెదిరింపు మెయిల్

- మోడీ,అమిత్ షా,జైశంకర్‌లను కూడా లేపేస్తామని హెచ్చరిక
- ఢిల్లీ మెట్రో, అసెంబ్లీలకు బాంబు బెదరింపులు

న్యూఢిల్లీ,

దేశంలోని ప్రముఖులను హతమారుస్తామంటూ ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తాకు ఒక బెదిరింపు ఈ మెయిల్ వచ్చింది. దీంతో ఈ అంశంపై భద్రతా సిబ్బంది, అధికారులు దృష్టిసారించి తగిన చర్యలు చేపట్టారు. మంగళవారం తనకు బెదిరింపు మెయిల్ వచ్చిందని స్పీకర్ విజేందర్ గుప్తా అధికారులకు తెలిపారు. దేశంలోని ప్రముఖులను హతమారుస్తామని పేర్కొంటూ ఆ మెయిల్ వచ్చింది. అందులో ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జై శంకర్, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఢిల్లీ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సందు వంటి ప్రముఖుల పేర్లు ఉన్నాయి. అలాగే ఢిల్లీ అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్‌లకు కూడా బాంబు బెదిరింపు వచ్చింది. దీనిపై సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది, అధికారులు వెంటనే అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్లలో బాంబ్ స్క్వాడ్‌తో, -మిగతా 2 లో

## బడ్జెట్‌ను కూడా జీర్ణించుకోలేని
# బీఆర్ఎస్

### ఏం తప్పు చేశామని అంతలా విమర్శలు




- విద్యార్థులకు అల్పాహారం ఇవ్వడం తప్పా
- మహిళలను కోటీశ్వరులను చేయాలనుకోవడం తప్పా
- బీమా పథకంలో ఆదుకోవాలనుకోవడం సరికాదా
- బడ్జెట్ ప్రతులు చించి ఎందుకు పారిపోయారు
- గతంలో అసెంబ్లీలో మాట్లాడే పరిస్థితి ఉండేదా
- బడ్జెట్‌పై చర్చకు సమాధానంలో బిఆర్ఎస్‌పై భట్టి చురకలు

హైదరాబాద్

బడ్జెట్‌లో మేం ఏం తప్పు చేశామని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం ఇవ్వడాన్ని కూడా ఓర్వలేకపోతే ఎలా? అని ప్రశ్నించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించడం నేరమా అని నిలదీశారు. కుటుంబంలో పెద్ద మరణిస్తే.. ఆ కుటుంబ పరిస్థితి తలకిందులైపోతుంది. అలాంటి కుటుంబాలకు ఆర్థిక సమస్యలు ఉండకూడదని బీమా కల్పించాం. సంక్షేమ పథకాల గురించి చెబుతుంటే.. -మిగతా 2 లో

## లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత పాపారావు..

ఒడిశాలో మరో నేత సరెండర్..! 2






## క్రిష్టియన్ మతం స్వీకరిస్తే ఎస్సీ,ఎస్టీ
# హక్కులు ఉండవు

- మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోతారు
- క్రిష్టియానిటిలో కుల వ్యవస్థ లేదు
- హిందువుల,సిక్కు, బౌద్ధ మత్‌స్థులకే కుల హక్కులు
- ఎపి హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ

మతమార్పిడికి సంబంధించి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మతం మారిన ఎస్సీలకు ఆ హోదా ఉండదని స్పష్టం చేసింది. క్రిష్టియన్‌లోకి మారిన వారికి ఎస్సీ కింద లభించే వెసలుబాటు ఉండదని తేల్చింది. మతం మారితన తరవాత అట్రాసిటీ చట్టం కింద కేసులపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. క్రైస్త్రవంలోకి మారిన వారు ఎస్సీ హక్కులు పొందలేరని స్పష్టం చేసింది. -మిగతా 2 లో

## వాయు కాలుష్య దేశంగా పాక్

- ప్రపంచంలోనే అత్యంత వాయు కాలుష్య నగరం మన దేశంలోనే..



2

# దివ్యాంగులను మోసం చేసిన కాంగ్రెస్




- వారికి ఆరువేల పెన్షన్ హామీ ఏమయ్యింది
- దివ్యాంగులకు మద్దతుగా నేడు ఇందిరాపార్క్ వద్ద ధర్నా
- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,

దాదాపు ఆరున్నర, 7 లక్షల మంది దివ్యాంగులకు కాంగ్రెస్ పార్టీ చాలా వాగ్దానాలు ఇచ్చింది. 100 రోజుల్లోనే 6 వేల పెన్షన్ అని చెప్పింది. రూ.6 వేల పెన్షన్ ఇంకా ఎందుకివ్వడం లేదని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేటీఆర్ దివ్యాంగులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీనిచ్చింది. బ్యాక్ లాగ్ పోస్టుల విషయంలో, -మిగతా 2 లో

# జీవన్‌రెడ్డితో ఫలించని పిసిసి చీఫ్ దౌత్యం



- పార్టీ వీడొద్దని కోరిన మహేశ్ గౌడ్
- నిర్ణయం ఎవరి చేతుల్లోనూ లేదన్న జీవన్ రెడ్డి
- తనను పార్టీలో కావాలనే దూరం పెట్టారన్న ఆవేదన
- నేడు పార్టీ కార్యకర్తలతో భేటీకి పిలుపు

జగిత్యాల

తన పదేళ్ల ఒంటరి పోరును పార్టీ అధిష్ఠానం చిన్నచూపు చూసిందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పీసీసీ చీఫ్ పదవి రాకున్నా.. పార్టీ అధికారంలోకి వచ్చినందుకు సంతోషపడ్డానన్నారు. మంగళవారం జగిత్యాలలోని తన నివాసానికి పార్టీ అధిష్ఠానం పంపిన దూతలతో సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. -మిగతా 2 లో

# బడ్జెట్‌ను కూడా జీర్ణించుకోలేని బిఆర్ఎస్

మొదటి తరువాయి

వినడానికి బీఆర్ఎస్‌కు సమయం లేదా? క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కావాలని ఉద్యోగులు పదేళ్ల నుంచి అడుగుతూనే ఉన్నారు. గతంలో వారు మాట్లాడేందుకు కూడా భయపడే పరిస్థితి కల్పించారు. గతంలో నేను ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదు. డిప్యూటీ సీఎం హోదాలో బడ్జెట్ ప్రవేశ పెడితే.. బడ్జెట్ పత్రాలు చించి సభ నుంచి వెళ్లిపోయారు. బీఆర్ఎస్ సభ్యులు చెప్పిందే మేం వినాలి.. వినకపోతే మేం వెళ్లిపోతామంటున్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని చులకనగా చూడకండి అంటూ భట్టి చురకలంటించారు. రైతు భరోసా పథకాన్ని బీఆర్ఎస్ ఎన్నికల స్కీమ్‌గా మార్చుకుంది. 2018లో ప్రజలు ఓట్లేసేందుకు క్యూలైన్‌లో ఉండగా.. రైతు భరోసా నిధులు జమచేశారు. మేం ఎప్పుడూ ఎన్నికల కోసం రైతు భరోసా నిధులు జమచేయలేదు. రైతులు పండించిన ధాన్యానికి క్వింటాకు రూ.500 అదనపు బోనస్ ఇస్తున్నాం. రైతులకు ఉచిత కరెంట్ పథకం పేటెంట్ హక్కు మాదే. వ్యవసాయాన్ని పండగలా చేసిందే కాంగ్రెస్. మా ప్రభుత్వం రాగానే రైతులకు ఒకేసారి రుణమాఫీ చేసింది. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదన్నదే బీఆర్ఎస్ ఆలోచన అంటూ దుయ్యబట్టారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే మా లక్ష్యం అని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో భట్టి విక్రమార్క ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రజలను, ఉద్యోగులను నిర్బంధించిన వారు.. ఇప్పుడు ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన బ్జడెట్‌ను వినే ఓపిక లేక సభ నుంచి వెళ్ళిపోవడం వారి అహంకారానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. గత పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న నాకు జరిగిన అవమానాలు రికార్డుల్లో స్పష్టంగా ఉన్నాయి. ప్రజల సమస్యల కోసం



మైక్ అడిగితే ఇవ్వని వారు, నేడు మేము ప్రతి అంశానికి సమాధానం ఇస్తామన్నా వినకుండా పారిపోతున్నారని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, తమ ఆలోచనలన్నీ ప్రజల అవసరాల చుట్టూనే తిరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకుందని భట్టి తెలిపారు. ఏదైనా కారణంతో ప్రభుత్వ ఉద్యోగి మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడకూడదన్న ఉద్దేశంతో రూ. 1.20 కోట్ల ప్రమాద భీమా కల్పించామని, దీనివల్ల 7.50 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని వివరించారు. గతంలో ఉద్యోగులను హౌస్ అరెస్టులు చేసి, భయం భయంగా బతికించిన బీఆర్ఎస్ నేతలకు ఈ సంక్షేమం ఇష్టం లేకే సభను వీడారని విమర్శించారు. పేద విద్యార్థులు ఖాళీ కడుపుతో బడికి రావద్దన్న ఆలోచనతో పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. వారంలో మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగిజావ అందించాలని నిర్ణయించామన్నారు. అంతేకాకుండా, ఇంటర్ విద్యార్థులకు కూడా మొట్టమొదటిసారి మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయబోతున్నామని, ఈ అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ప్రతిపక్షం బ్జడెట్ కాగితాలు చించి చెవిలో పెట్టుకుని వెళ్ళిపోయారని ఎద్దేవా చేశారు. వ్యవసాయాన్ని పండుగ చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని చెబుతూ, ఉచిత విద్యుత్ అనేది కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందించేందుకు రూ. 14 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. రైతు భరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశామని, గత ప్రభుత్వంలాగా ఓట్ల కోసం ఔటర్ రింగ్ రోడ్డును కుదువబెట్టి డబ్బులు పంచే సంస్కృతి తమది కాదని హితవు పలికారు. సన్నధాన్యం పండించే రైతులకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకుంటామని భరోసా ఇచ్చారు. మత, ప్రాంత భేదం లేకుండా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ. 5 లక్షల ప్రమాద భీమా కల్పించామని, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, ఆర్టీసీ ఉచిత ప్రయాణం వంటి పథకాల కోసం రూ. 50 వేల కోట్లు కేటాయించామని భట్టి విక్రమార్క వివరించారు. వ్యక్తులుగా తాము చిన్నవాళ్ళం కావచ్చు కానీ, తాము చేపట్టిన ప్రజాస్వామ్య పక్రియను మన్నించి చర్చలో పాల్గొనాల్సింది పోయి, 'ఆడలేక మద్యలో ఓడు' అన్నట్టుగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా తెలంగాణ ప్రజల జీవితాల్లో మార్పు కోసం తమ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ఆయన ప్రసంగాన్ని ముగించారు.

# దివ్యాంగులను మోసం చేసిన కాంగ్రెస్

మొదటి తరువాయి

చదువుల విషయంలో కానీ చాలా చాలా వాగ్దానాలు వారి అభయహస్తం మేనిఫెస్టోలో చాలా వివరంగా ఇచ్చారు. అవన్నీ కూడా మా సోదరుల దగ్గర చాలా వివరంగా వారి ఫోన్లలో, వారి మనసుల్లో ముద్రించుకొని పోయి ఉన్నయి. తెల్లారి లేస్తే శారీరకంగా అవస్థలు పడే దివ్యాంగులు కోరుతున్నది ప్రత్యేకంగా కొత్తగా ఏం లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి. కాంగ్రెస్ పార్టీగా ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని వారు ఇవాళ అసెంబ్లీలోకి రావాలని ప్రయత్నం చేశారు. నేనడిగాను అసెంబ్లీలో లోపలికి రానీయండి.. మా లెసిస్లేచర్ పార్టీ ఆఫీస్‌లో కలుద్దాం. వారు బయట రోడ్డు మీద కలవటం కరెక్టు కాదు. కానీ వీళ్లంతా వస్తే మాకేదో ఇబ్బంది అయితది. వాళ్లను వద్దు అని చెప్పి పాసులు కూడా ఇయ్యకుండా సతాయిస్తే వారిని నడిరోడ్డుమీద



కలవాల్సిన దుస్థితి ఈ రాష్ట్రంలో నెలకొందని కేటీఆర్ మండిపడ్డారు. దివ్యాంగుల గురించి కళ్లబొల్లి కబుర్లు చెప్పి ఓట్లు పొంది గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని మేం ఈ బ్జడెట్ సెషన్‌లో అడుగుతాం.. నిలదీస్తాం. రూ.6 వేల పెన్షన్ ఇంకా ఎందుకివ్వడం లేదు. పక్క రాష్ట్రంలో రూ.6 వేల పెన్షన్ ఇస్తున్నరు. మీరు గద్దెనెక్కిన తర్వాత మూడో బ్జడెట్ ఇది 60 శాతం సమయం అయిపోయిన తర్వాత కూడా ఎందుకు ఇంకా డబ్బులు కేటాయించడం లేదు. నిలదీస్తాం. దీంతోపాటు దివ్యాంగులకు గతంలో మేం డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇచ్చి ఆదుకునే ప్రయత్నం చేసినం. ప్రతీ దాంట్లో కోటా పెట్టి వారిని ఆదుకునే ప్రయత్నం చేశాం. భవిష్యత్‌లో ఇంకా ఎక్కువ చేస్తాం. కానీ ఈ ప్రభుత్వం దివ్యాంగ సోదరసోదరీమణులకు ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా వదిలిపెట్టమని కేటీఆర్ హెచ్చరించారు. నేడు ఇందిరాపార్క్ దగ్గర వాళ్లు రిలే నిరాహార దీక్షకు పిలుపునిచ్చారు దానికి కూడా మా మద్దతు ఉంటుంది. పార్టీ నాయకులం కూడా హాజరవుతాం. తప్పకుండా దాన్ని కూడా విజయవంతం చేయాల్సిందిగా దివ్యాంగ సోదరులను విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# జీవన్‌రెడ్డితో ఫలించని పిసిసి చీఫ్ దౌత్యం

మొదటి తరువాయి

రాజకీయాల్లో తనది పూలబాట కాదని.. ముళ్ల బాట అని స్పష్టం చేశారు. పీసీసీ చీఫ్ కాబట్టి రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి, సీఎల్పీ లీడర్ కాబట్టి భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చారన్నారు. కానీ తాను శాసన మండలిలో నేతను అని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి గుర్తు చేశారు. మరి తనకెందుకు అన్యాయం చేశారంటూ కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలను ఈ సందర్భంగా జీవన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపుల్లో మనకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదర్శం కాదు కదా? అంటూ కాంగ్రెస్ నేతలకు ఆయన చరకలంటించారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనలు ఏమిటి? మనం చేస్తున్నదేమిటంటూ రాష్ట్రంలోని పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా నిలదీశారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ వంటి నేతలు ఇచ్చిన హామీ అమలు కాకపోతే పార్టీ ఎందుకంటూ జీవన్ రెడ్డి ఈ సందర్భంగా కొంత అసహనం వ్యక్తం చేశారు. అధిష్ఠానం తనను బుజ్జగించలేదని చెప్పారు. తాను పార్టీ వీడి వెళ్తున్నానని తెలిసి.. అలా వచ్చి వెళ్లారంటూ కాంగ్రెస్ ప్రతినిధుల రాకపై జీవన్ రెడ్డి స్పందించారు.కాంగ్రెస్ పార్టీని వీడొద్దని మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని కోరామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. జగిత్యాలలో జీవన్‌రెడ్డితో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సాకేవత్‌తో కలిసి ఆయన సమావేశమయ్యారు. సుదీర్ఘమైన రాజకీయ చరిత్ర, 43 ఏళ్ల అనుభవం ఉన్న నాయకుడు జీవన్‌రెడ్డి. ఆయన మాకు తండ్రిలాంటివారు. రాజకీయాల్లో ఆయన సీనియర్ నేత. జీవన్‌రెడ్డిని కొన్ని ఇబ్బందులకు గురయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఆయన్ను వదలుకోదలచుకోలేదు. పార్టీ వీడే అంశంలో పునరాలోచన చేయాలని కోరాం అని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. జగిత్యాలలో జీవన్ రెడ్డితో పీసీసీ అధ్యక్షులు మహేష్ భేటీ ముగిసింది. పార్టీలో కొనసాగండి, పార్టీని వీడకండి. భవిష్యత్తుపై చర్చిద్దామని పీసీసీ చర్చలు జరిపారు. ఏఐసీసీ నాయకులు సైతం పార్టీలోనే కొనసాగాలని జీవన్ రెడ్డిని కోరారు. భేటీ అనంతరం మహేష్‌గౌడ్ మాట్లాడారు. 'జీవన్ రెడ్డి మా తండ్రి సమానులు. 43 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఆయనది. రాష్ట్రంలో అంతకన్నా సీనియర్ నాయకులు లేరు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కొంత ఇబ్బంది పడ్డారు. ఈ వయసులోనూ ఇబ్బంది పడ్డారు. కొన్ని సార్లు రాజకీయంలో అనుకోని నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. జీవన్‌రెడ్డి ఇబ్బందుల్లో ఉన్నారు కాబట్టి నా సూచనల మేరకు మంత్రి శ్రీధర్ బాబు వచ్చారు. నేను కూడా ఈ రోజుల కలిశాను. కాంగ్రెస్‌తో అనుబంధాన్ని తెంచొద్దని, మమ్మల్ని వీడొద్దని వారికి విన్నవించడం జరిగింది. కార్యకర్తల ఒత్తిడి తదితర కారణాల వల్ల వారు ఈ నిర్ణయం తీసుకుంది. వారు పార్టీలోనే ఉండాలని ఏఐసీసీ పట్టుబడుతోంది. నాకు జీవన్‌రెడ్డితో 1986 నుంచి పరిచయం. అప్పటి నుంచి మాకు రాజకీయంగా సలహాలు ఇచ్చారని తెలిపారు. జీవన్ రెడ్డి రాజీనామా చేయరు అనే ఆశతో ఇక్కడి నుంచి వెళ్తున్నామని మహేష్‌కుమార్ గౌడ్ చెప్పారు.అయితే వారు ఎలాంటి హామీ ఇవ్వలేక పోయారు. దీంతో ఆయనకు సూచనలు చేసి వెనుదిరిగారు. పార్టీ మారడామా లేదా అన్నది కూడా తన చేతిలో లేదని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి వ్యాఖయానించారు. ఇప్పటికే శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్‌లు ఓమారు జీవన్ రెడ్డితో భేటీ అయ్యారు. ఇక ఈ భేటీ అంనంతరం ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ఈ చర్చలు ఫలించలేదు. జీవన్‌రెడ్డి ఇంటిపై ఉన్న కాంగ్రెస్ ఫ్లెక్సీని అభిమానులు తొలగించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇది పరిష్కారం లేని సమస్యగా మారింది.. సమస్యకు పరిష్కారం నా దగ్గర లేదు.. వారి దగ్గర కూడా లేదు.

# వాయు కాలుష్య దేశంగా పాక్

**ప్రపంచంలోనే అత్యంత వాయు కాలుష్య నగరం మన దేశంలోనే..**

**న్యూఢిల్లీ,**

ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాలు, దేశాలకు సంబంధించిన జాబితా ఒకటి తాజాగా విడుదలైంది. గత ఏడాది అంచనాల ప్రకారం ప్రపచంలోనే అత్యంత వాయు కాలుష్య దేశంగా పాకిస్తాన్ నిలిచింది. ఇక ప్రపంచంలోనే అత్యంత వాయు కాలుష్య నగరంగా ఇండియాలోని చిన్న పట్టణమైన లోని నిలిచింది. ఇది ఉత్తర ప్రదేశ్, ఘజియాబాద్‌కు దగ్గర్లో ఉంటుంది. ఐక్యూఎయిర్ అనే స్విట్జర్లాండ్‌కు చెందిన సంస్థ 2025లో అత్యంత వాయు కాలుష్య దేశాలు, నగరాలకు సంబంధించి నివేదిక రూపొందించింది. ఈ జాబితాను మంగళవారం విడుదల



చేసింది. దీని ప్రకారం మొత్తం 143 దేశాల్లో వాయు కాలుష్యాన్ని పరిగణనలోకి తీసుకున్నారు. ఇందులో 130 దేశాలు ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన వాయు కాలుష్య ప్రమాణాల్లో విఫలమయ్యాయి. లోని నగరంలో పీఎం 2.5కి వాయు కాలుష్యం 112.5 మైక్రో గ్రామ్స్‌గా ఉంది. పీఎం 2.5 అంటే 2.5 మైక్రోమీటర్లకంటే తక్కువగా ఉన్న కాలుష్య రేణువులు అని అర్థం. ఇంత తక్కువగా ఉంటే అవి ముక్కు, శ్వాస ద్వారా లంగ్స్‌లోకి, రక్తంలోకి చొచ్చుకుపోగలవు. దీంతో ఆస్తమా, గుండె జబ్బులు వంటి అనారోగ్యాలు దరిచేరే అవకాశం ఉంది. లోని నగరం నేషనల్ క్యాపిటల్ రీజన్ (ఎన్‌సీఆర్) పరిధిలో ఉంది. చుట్టుపక్కల పరిశ్రమలు ఉండటం, వాహన కాలుష్యం కారణంగా ఇక్కడ పొల్యూషన్ పెరుగుతోంది. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యం కలిగిన దేశంగా పాకిస్తాన్ నిలిచింది. ఇక్కడ సాధారణ వాయు ప్రమాణాలకంటే 13 రెట్లు ఎక్కువ కాలుష్యం ఉంది. కాలుష్యం ఎక్కువగా ఉన్న రెండో దేశంగా పాకిస్తాన్, మూడో దేశంగా తజికిస్తాన్ ఉన్నాయి. మొత్తం 75 దేశాల్లో కాలుష్య స్థాయిలు తగ్గగా, 54 దేశాల్లో పెరిగాయి. 2024లో ప్రపంచంలోని నగరాల్లో 17 శాతం మాత్రమే వాయు ప్రమాణాలను అందుకోగా, 2025లో ఈ సంఖ్య 14 శాతానికి తగ్గింది.

## ఇరాన్‌తో యుద్ధం వేళ మోదీకి ట్రంప్ ఫోన్..

మొదటి తరువాయి

ట్రంప్‌తో చర్చలపై మోదీ తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. ట్రంప్ నుంచి కాల్ అందుకున్నట్లు, పశ్చిమాసియా ఉద్రిక్తతలపై చర్చించినట్లు తెలిపారు. ఉద్రిక్తతలు తగ్గించేందుకు, శాంతి స్థాపనకు ఇండియా ఎప్పుడూ మద్దతుగా ఉంటుందని మోదీ అభిప్రాయపడ్డారు. అలాగే, హార్ముజ్ జలసంధిని తెరిచి, ప్రపంచ అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉంచడం అవసరమని పేర్కొన్నారు. ఈ అంశంలో స్థిరత్వం, శాంతికి ఎప్పుడూ అందుబాటులో ఉంటామని ట్రంప్‌నకు మోదీ తెలిపారు. హార్ముజ్ జలసంధిలో అడ్డగింత అంగీకరించదగింది కాదని మోదీ అంతకుముందు పార్లమెంట్‌లో అన్నారు. వాణిజ్య నౌకలపై దాడి చేయడం సరికాదన్నారు. చర్చలు, దౌత్య మార్గాల ద్వారా భారత నౌకల్ని సురక్షితంగా తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఇరాన్‌పై ఐదు రోజులపాటు దాడులు ఆపేస్తామని ట్రంప్ పేర్కొన్న మరుసటి రోజే ప్రధాని మోదీకి ఫోన్ చేయడం విశేషం.

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌కు బాంబు బెదిరింపు మెయిల్

మొదటి తరువాయి

డిస్పోజబుల్ టీమ్స్‌తో తనిఖీలు చేపట్టారు. అసెంబ్లీ ప్రాంగణం, మెట్రో స్టేషన్ పరిసరాల్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ప్రాంతం మొత్తం హై అలర్ట్ కొనసాగిస్తున్నారు. అయితే, ఇలాంటి బెదిరింపులు రావడం సహజమే అని, అలాగని వాటిని తేలిగ్గా తీసుకోలేమని, అందుకే భద్రతను కట్టుదిట్టం చేశామని ఢిల్లీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ మోహన్ సింగ్ బిష్ట్ అన్నారు. ఈ బెదిరింపులపై తామేమీ భయపడటం లేదని, అసెంబ్లీ సమావేశాలు యథావిధిగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. పరిస్థితి అదుపులోనే ఉందని, భద్రత విషయంలో ఎలాంటి ఆందోళనా అవసరం లేదని బీజేపీ ఎమ్మెల్యేలు అన్నారు. ఇక ఢిల్లీ అసెంబ్లీలో బ్జడెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా సీఎం రేఖా గుప్తా కూడా అసెంబ్లీకి చేరుకున్నారు. బెదిరింపు ఈ మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకునేందుకు అధికారులు ఆరాతీస్తున్నారు.

## క్రిష్టియన్ మతం స్వీకరిస్తే ఎస్సీ,ఎస్టీ హక్కులు ఉండవు

మొదటి తరువాయి

హిందువులు, బౌద్ధులు, సిక్కులు మాత్రమే ఆ హక్కులు పొందుతారని పేర్కొంది. ఈ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ చింతాడ ఆనంద్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టి.. మంగళశారం తుది ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెంలో పాస్టర్ చింతాడ ఆనంద్ ఎటువంటి అనుమతులు లేకుండా చర్చి నిర్వహించడంపై అక్కల రామిరెడ్డితో పాటు స్థానికులు అభ్యంతరం తెలిపారు. వారిపై అట్రాసిటీ నిరోధక చట్టం కింద ఆనంద్ కేసు పెట్టారు. ఆ కేసును కొట్టివేయాలంటూ రామిరెడ్డి, స్థానికులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. చింతాడ ఆనంద్ పాస్టర్‌గా పనిచేస్తుండటంతో క్రైస్త్రవుడవుతారని.. రాజ్యాంగం ప్రకారం షెడ్యూలు కులాలకు సంబంధం ఉండదని రామిరెడ్డి తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. పుట్టుకతో హిందువు అయినా.. క్రైస్త్రవం స్వీకరించడంతో ఆనంద్ షెడ్యూల్ కులానికి చెందరని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అట్రాసిటీ చట్టంలోని సెక్షన్లు ఆయనకు వర్తించవని, ఫిర్యాదు చట్ట వ్యతిరేకమని.. తమపై పెట్టిన కేసుకు విచారణార్హత లేదని వాదించారు. రామిరెడ్డి తరపు న్యాయవాదుల వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. క్రైస్త్రవ మతంలో కులవ్యవస్థ లేదని పేర్కొంది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన వారికే ఎస్సీ హక్కులు పొందే అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ అంజరియా ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించింది. హిందూ, బౌద్ధ, సిక్కు మతాల్లోని వారు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలా కాకుండా మతం మారితే ఎస్సీ హోదా రద్దవుతుందని తేల్చి చెప్పింది. క్రైస్త్రవ మతంలోకి మారి పాస్టర్‌గా పని చేస్తున్న వ్యక్తి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రక్షణ పొందలేరని స్పష్టం చేసింది. పాస్టర్ ఆనంద్ దశాబ్దానికి పైగా క్రైస్త్రవంలో ఉన్నారని.. తిరిగి మారలేదని నిరూపణ అయిందని ధర్మాసనం పేర్కొంది.

## లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత పాపారావు..

**ఒడిశాలో మరో నేత సరెండర్..!**

**న్యూఢిల్లీ,**

: మావోయిస్టు అగ్రనేత పాపారావ అలియాస్ సున్నం చంద్రయ్య లొంగిపోయారు. తన అనుచరులతో కలిసి ఆయన బీజాపూర్ ఎస్పీ ఎదుట సరెండర్ అయ్యారు. ఆయనతో పాటు లొంగిపోయిన 17మందిలో.. 10 మంది పురుషులు, 8 మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. వీరినుంచి పోలీసులు భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. మరో కీలక నేత సుక్రు సైతం ఒడిశాలో లొంగిపోయారు.ఆపరేషన్ కగార్ ఉధృతమవ్వడం, లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వాలు పునరావాసం కల్పిస్తున్న నేపథ్యంలో కీలక నేతలు జనం వీడుతున్నారు. ఇప్పటికే పలువరు కీలక నేతలు జనజీవన ప్రవంతిలో కలవగా బస్తర్‌కు చెందిన పాపారావు కూడా లొంగిపోయారు. ఆయనపై రూ.2 కోట్ల రివార్డు ఉంది. పావార 50కి పైగా ఏసులు 76 మంది భద్రతా సిబ్బంది హత్యలో పాపారావు హస్తముంది.సుక్మా జిల్లా కలెక్టర్ కిడ్నాప్ కేసులోనూ ఆయన పాత్ర ఉంది. ఒడిశాలో లొంగిపోయిన సుక్రుపై రూ.55 లక్షల రివార్డు ఉంది.

## దక్షిణాది రాష్ట్రాలు పోరాటానికి సిద్ధం కావాలి

మొదటి తరువాయి

పెంపుతో దక్షిణాది రాష్ట్రాల అవసరం లేకుండా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అలాగైతే జాతీయ రాజకీయాల్లో దక్షిణాది రాష్ట్రాల నేతలకు చోటు లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా లెక్కల ఆధారంగా సీట్ల పెంపు జరిగినా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం జరుగుతుందని చెప్పారు. అన్ని పక్షాలతో చర్చ జరిపి సీట్ల పెంపుపై ముందుకెళ్లాలని సూచించారు. మొదటి నుంచీ దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో కేంద్ర ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపుతున్నదనీ, ఉత్తర, దక్షిణ భారతాలకి మధ్య అంతరాన్ని ఎన్డీఏ ప్రభుత్వం పెంచుతున్నదని విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పారు. తాను ఇంకా ఎనిమిదేండ్లు తెలంగాణ రాజకీయాల్లో ఉంటానని సీఎం చెప్పారు. తాను దేశ రాజకీయాల్లో పనిచేయాలా? వద్దా? అనేది పార్టీ అధిష్టానం నిర్ణయిస్తుందని వ్యాఖ్యానించారు. మోడీ త్రీడీ పాలసీకి వ్యతిరేకంగా దక్షిణాదిని ఐక్యం చేయాల్సిన అవసరముందని నొక్కి చెప్పారు. దక్షిణాది నుంచి ఎన్నికైన వారికి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. మొదటి నుంచీ బీజేపీలో ఉన్నవారిని పక్కకు ఎందుకు పెట్టారని నిలదీశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు దక్షిణాది నేతలు రాష్ట్రపతులు అయ్యారని గుర్తుచేశారు. తమ పార్టీది ఇండియా అంతా ఒక్కటే అనే సిద్ధాంతం అని చెప్పారు. కానీ, మోడీ అధికారంలోకి వచ్చిన 12 ఏండ్లలో దక్షిణాదికి గుర్తింపు ఏదని ప్రశ్నించారు. రాజకీయ వివక్ష కొనసాగించడం బీజేపీకి వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. కేంద్ర మంత్రిత్వ శాఖల్లో, టాప్‌టెన్ పదవుల్లో ఒక్కటి కూడా దక్షిణాది నేతలకు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. తమ నేత రాహుల్‌గాంధీ దేశం గురించి ఆలోచిస్తుంటే మోడీ, అమిత్‌షా అందుకు భిన్నంగా ప్రజలపై భారాలు మోపడంపై ఆలోచిస్తున్నారని ఎద్దేవా చేశారు. నిర్ణయాలు తీసుకున్న తర్వాత అన్ని పార్టీలనూ పిలవటం బీజేపీకి ఆనవాయితీగా మారిందని విమర్శించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సదుపాయాల కల్పనకు సత్వర చర్యలు

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**
**జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి**
**ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ అరుణ కుమారి**

వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ

14 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన కిషోర బాలికలకు భవిష్యత్తులో సర్వైకల్ క్యాన్సర్ రాకుండా ఉచితంగా హెచ్.పి.వి వ్యాక్సిన్ ప్రభుత్వ ఆసుపత్రిలో కోటి రూపాయల నిధులతో కొత్తగా ఏర్పాటు చేయనున్న సి.టి స్కాన్ – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వైద్యులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఎం ఐ డి సి ఇంజనీర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, మాతా శిశు సంరక్షణ కేంద్రం సూపరింటెండెంట్ లతో కలిసి కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక కోటి రూపాయల నిధులతో కొత్తగా ఏర్పాటు చేయనున్న సి.టి.స్కాన్ సెంటరు, సదరం క్యాంపు కేంద్రాలలో జరుగుచున్న పనుల పురోగతిని పరిశీలించారు. వీటితో పాటు ఆసుపత్రికి అవసరమైన వీల్ చైర్లు, బి.పి. కొలిచే మిషన్లు ఇతర మౌలిక సదుపాయాలు సమకూర్చుకోడానికి అవసరమైన ప్రతిపాదనలు



సిద్ధం చేసి సమర్పించాల్సిందిగా ఆదేశించారు. ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభోత్సవం చేసుకునే విధంగా సి.టి స్కాన్, సదరం క్యాంపు గదుల నిర్మాణం త్వరగా పూర్తి చేసి అందులో సమకూర్చాల్సిన యంత్ర సామాగ్రికి వెంటనే ఆర్డరు పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. శిథిలావస్తలో ఉన్న పాత క్షయ వ్యాధి వార్డు గదులను తొలగించండి. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంతకు ముందు ఉన్న పాత క్షయ వ్యాధి భవనం పూర్తిగా శిలావస్థకు చేరుకున్నందున రోడ్లు భవనాల ఇంజనీరు ఆమోదంతో భవనాన్ని తొలగించాలని సూచించారు. వర్షాకాలంలో తడిచి కూలిపోయే ప్రమాదం ఉన్నందున అంతకంటే ముందే శిథిలాలను తొలగించాలని సహాయ ఇంజనీరును ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కేంద్రాన్ని సందర్శించారు. ఇప్పటి వరకు ఎంత మంది కిశోర బాలికలకు వ్యాక్సిన్ ఇచ్చారు, బాలికల వెంట తల్లిదండ్రులు వస్తున్నారా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. మహిళలకు వచ్చే గర్భాశయ క్యాన్సరు వ్యాధి ఎప్పటికీ రాకుండా ఉండటానికి ప్రస్తుతం 14-15 సంవత్సరాల కిషోర బాలికలకు హెచ్.పి.వి. వ్యాక్సిన్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. అమ్మాయిలు కేవలం ఒకసారి మాత్రమే ఈ వ్యాక్సిన్ తీసుకుంటే జీవితంలో ఎప్పుడూ క్యాన్సర్ దరిచేరదు. ఇంతటి మహత్తరమైన ఈ వ్యాక్సిన్ పట్ల తల్లిదండ్రులు, కిషోర బాలికలకు అవగాహన కల్పించి ప్రతి కిషోర బాలికకు సురక్షితమైన హెచ్.పి.వి వ్యాక్సిన్ ఇప్పించి సర్వైకల్ క్యాన్సర్ నుండి కాపాడుకునేవిధంగా చూడాలని వైద్య సిబ్బందిని సూచించారు. అంతకు ముందు కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిలో తనకు సి.బి.పి. హెచ్.బి.1 రక్త పరీక్షలు చేయించుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా సాయినాథ్ రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. అరుణ కుమారి, డా. పరిమళ, ఇతర వైద్య సిబ్బంది, తెలంగాణ యం.ఐ.డి.సి సహాయ ఇంజనీరు శివ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# వనపర్తి జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

**పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**
**జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి**

వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ

వనపర్తి జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లా గా తీర్చేదిద్దాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సాయినాథ్ రెడ్డి, ఈ సందర్భంగా అన్నారు. క్షయ వ్యాధికి మందులు అందుబాటులో ఉన్నాయని, ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడుతూ పౌష్టికాహారం తీసుకుంటే క్షయ వ్యాధి పూర్తిగా నయమైపోతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక టి.బి. నివారణ కేంద్రంలో కలెక్టర్ వంద రోజుల క్యాంపెయిన్ వాహనానికి జెండా ఊపి ప్రారంభించారు. ఈ వంద రోజుల కార్యక్రమంలో వైద్య సిబ్బంది గ్రామ గ్రామాలకు తిరుగుతూ టి.బి. లక్షణాలు ఉన్న




వ్యక్తులకు ఉచితంగా మొబైల్ ఎక్సరే, తేమడ పరీక్షలు నిర్వహించి టి.బి. ఉన్న రోగులకు ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుంది. క్షయ వ్యాధి రోగులను గుర్తించే కార్యక్రమం ఇప్పటికే జిల్లాలో నిర్వహించి క్షయ వ్యాధిగ్రస్తులకు ఆరు నెలలపాటు ఉచితంగా మందులు పౌష్టికాహారం వెయ్యి రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగ కలెక్టర్ చేతుల మీదుగా క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేశారు. ఈ కీట్లలో గోధుమ పిండి, మంచి నూనె, బెల్లం, వేరుశనగ, పప్పు దినుసులు వంటి ఆహార పదార్థాలు ఉన్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టి బి అనేది ఒక అంటూ వ్యాధి అని దీనిని ఆదిలోనే గుర్తించి ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఇచ్చే మందులను (6) నెలలపాటు క్రమం తప్పకుండా వాడితే జీవితంలో మరెప్పుడూ టీబి రాకుండా నయం అయిపోతుందన్నారు. ఒక నెల, రెండు నెలలు వాడి ఇక నయం అయిపోతుందని మందులు వేసుకోవడం మానేస్తే కొద్ది రోజులకే తిరిగి వ్యాధి వస్తుందని చెప్పారు. అందుకే వ్యాధిగ్రస్తులు జాగ్రత్తగా ఉండి ఆరు నెలలు మందులు వాడి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చు అని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ రమేష్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ అవగాహన ర్యాలీ

సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట ప్రతినిధి 23 మార్చ్

ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులతో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ గారి ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీని నిర్వహించడం జరిగినది. టి బి అంతం – మన అందరి పంతం. టి బి రహీత సమాజాన్ని -నిర్మిద్దాం. టి బికి -పరీక్షలు ఉచితం. టి బి కి -మందులు ఉచితం వంటి నినాదాలతో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు,ర్యాలీ అనంతరం పాఠశాల విద్యార్థులకు డాక్టర్ వరుణ, హెల్త్ ఎడ్యుకేటర్ అడిదెల మోహన్ రెడ్డి టి బి వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పినారు. ఎవరికైనా రెండు వారాలకి మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవటం,




రాత్రి పూట చెమటలతో జ్వరం రావటం, దగ్గులో తెమడ పడటం, అలసట వంటి మొదలగు లక్షణాలు ఉంటే వెంటనే హాస్పిటల్ కి వచ్చి పరీక్షలు చేహించు కోవాలని విద్యార్థులకు సూచించారు.వ్యక్తి గత పరిశుభ్రత పై అవగహన కల్పించినారు. వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పినారు. అనంతరం విద్యార్థులచే మానవహారం నిర్వహించి ,టి బి ప్రతిజ్ఞ ఛేహించినారు. ఈ కార్యక్రమములో డాక్టర్ వరుణ, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యేసు మని, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం రాధ,టిబి క్లస్టర్ కోఆర్డినేటర్ తిరుపతి,ఆశా కార్యకర్త సునీత,పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# 3వ వసంతల పూర్తి చేసుకుని 4 వసంతలకు

**అడుగుపెడుతున్న ఈశ్వర కృప వృద్ధుల ఆశ్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏసిపి మడత రమేష్**



మర్చి సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

ఈరోజు వీర్లపల్లి లో ని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో మూడు వసంతాలు పూర్తిచేసుకుని నాలుగో వసంతం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఏసిపి మడత రమేష్ మరియు జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు మరియు ఈశ్వర కృప వృద్ధాశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు పి టి స్వామి మరియు 21 22వ వార్డు కార్పొరేటర్లు కందుల స్వరూప సతీష్ మరియు కన్నూరి భాగ్యలక్ష్మి శంకరన్న మరియు సామాజిక తెలంగాణ పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కనుకుంట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలోనీ వృద్ధులు ఆశ్రమ నిర్వాహకులు అధిక అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలను ప్రారంభించిన మండల విద్యాధికారి జింక మల్లేష్



మార్చి సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

ఉమ్మడి రామగుండం మండల స్థాయి క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ఎంపిక కొరకు నిర్వహించిన పోటీలను మండల విద్యాధికారి జింక మల్లేష్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జ్యోతి నగర్ ప్రధానోపాధ్యాయులు జయరాజులు ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం స్పోర్ట్స్ పాఠశాలలో నాలుగో తరగతిలో ప్రవేశాలపై ఎంపిక పోటీలను నిర్వహిస్తుందని ఇందులో మంచి ప్రతిభ కలిగిన విద్యార్థులు ఎంపికై ప్రవేశాలు పొందుతున్నారని ఉమ్మడి రామగుండం పరిధిలోని విద్యార్థులు ఇట్టి పోటీలలో చక్కని చురుకుదనంతో పాల్గొని మంచి నైపుణ్యాలను కలిగి క్రీడా పాఠశాలల ప్రవేశం పొందాలని మండల విద్యాధికారి ఆకాంక్షించారు. చిన్నతనంలోనే తమ పిల్లల్ని స్పోర్ట్స్ పాఠశాలలో చేర్పించాలని ఆలోచన తల్లిదండ్రులకు రావడం అభినందనీయమని తల్లిదండ్రులను అభినందించారు. ప్రభుత్వ అందిస్తున్న ప్రోత్సాహంతో రాబోయే కాలంలో క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉందని వారు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించి దేశ కీర్తిని పెంపొందిస్తారని ఆకాంక్షించారు ఇట్టి కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా పాఠశాలల క్రీడా సమైక్య కార్యదర్శి కనుక్కుంట లక్ష్మణ్ మరియు సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు శోభారాణి విజయ్ కుమార్ మాధవి సోమశేఖర్ జావిద్ రమాదేవి ప్రకాష్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మద్దిశెట్టి సామేలు ఆరోగ్యం పట్ల పరామర్శ - డా.

**ఏపీజే అబ్దుల్ కలాం స్మృతి ఇంటర్నేషనల్ చైర్మన్ డా. సామ్యూల్ రెడ్డి, డా. రఘువీర్ రెడ్డి భేటీలి**




సామాజిక తెలంగాణ మార్చి 24 సరోజనాపురం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సర్వజనాపురం ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ డ ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జ్ అయిన మద్దిశెట్టి సామేలు ఆరోగ్యం బాగోలేదని తెలుసుకొని, డా. ఏపీజే అబ్దుల్ కలాం స్మృతి ఇంటర్నేషనల్ సంస్థ చైర్మన్ డా. సామ్యూల్ రెడ్డి, మరియు ప్రముఖ వైద్యులు లిడా. రఘువీర్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మద్దిశెట్టి సామేలు, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, అవసరమైన వైద్య సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. మద్దిశెట్టి సామేలు కూడా వారి పరామర్శకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వైద్యుల సూచనల మేరకు చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.ఈ భేటీ సందర్భంగా పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు కూడా పాల్గొని, ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.

## రాజీ మార్గంమే - రాజా మార్గం

**ప్రజలు లోక్ అదాలత్ ను సద్వినియోగించుకోవాలి.**

**ఎస్సై అరవింద్ కుమార్**




సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి అశోక్

ఈ నెల 28 న నిర్వహించే జాతీయ మేఘ లోక్ అధాలత్ అందరు సద్వినియోగం చేసుకొని టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్ అన్నారు. ఈ సందర్బంగా పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ భావితరం భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, పెట్టీ ( డ్రైవింగ్ లైసెన్స్ లేని, మైనర్ డ్రైవింగ్ నంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలు జప్తు చేసిన కేసులు, రాంగ్ సైడ్ డ్రైవింగ్ కేసులు మొదలైనవి ) ఎక్కువ చాలాన్లు పెండింగ్ ఉన్న కేసులను రాజి చేసుకోవాలని, పై ట్రాఫిక్ పోలీసు సంబంధిత కేసులతో పాటు ఈ లోక్ అదాలత్ లో పాత కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి పంపకాలు, భార్య భర్తల పంచాయితీలు, బ్యాంక్ రికవరీలు, చెక్ బౌన్స్ కేసులు, కొట్లాటలు, రోడ్ ఆక్సిడెంట్స్ కేసులు, పేకాట, ఎక్షైజ్ కేసులు దొంగతనం కేసులు, కూడా ఈనెల 24 నుండి 28వ28 వరకు అల్లాదుర్గం కోర్టులో నిర్వహించడం జరుగుతుందని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పంతాలకు పోకుండా మానసిక ప్రశాంతత కొరకై రాజి మార్గం ఉత్తమైనది. సమస్యలను సమస్యలుగా కాకుండా, పరిష్కారాల దిశగా ఆలోచన చేయాలని ఇట్టి లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారం కోసం ఏవైనా సందేహాలు ఉన్న స్థానిక టేక్మాల్ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించవచ్చని అన్నారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కలిసిన దేశేట్టి జీవన్



జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి

ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేశేట్టి జీవన్, జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పార్టీ పట్ల తమ అంకితభావాన్ని వ్యక్తం చేస్తూ, ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో పార్టీని వీడకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలంలోని పలు సమస్యలను మాజీ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వాటిపై ఆయన వివరాలు తెలుసుకుంటూ స్థానిక పరిస్థితులపై ఆరా తీశారు . ప్రాంతీయ సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించినట్లు తెలిసింది.

## వేంనరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మనోజ్ కట్ట



జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతి నిధి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారుగా కొనసాగుతూ ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని టీపీసీసీ సోషల్ మీడియా కో-కన్వీనర్ మనోజ్ కట్ట వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మనోజ్ కట్ట, వేం నరేందర్ రెడ్డికి శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మనోజ్ కట్ట మాట్లాడుతూ, వేం నరేందర్ రెడ్డి వంటి అనుభవజ్ఞుడైన నాయకుడు రాజ్యసభకు ఎన్నికవ్వడం తెలంగాణకు గర్వకారణమని పేర్కొన్నారు. వారి నాయకత్వం దేశాభివృద్ధికి, రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగపడుతుందని, రాజ్యసభలో తెలంగాణ ప్రజల గొంతుకను బలంగా వినిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బిఎన్ తిమ్మాపురం గ్రామాన్ని,మరియు నూతన

**కాలనీని,సందర్శించిన యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**భూ నిర్వాసితులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తాం**

**వెంటనే,ముఖ్యమంత్రి తో మాట్లాడి,బస్వాపూర్ ప్రాజెక్ట్ లొ ఇండ్లు కోల్పోయిన వారికి**

**నష్ట పరిహారం అందేలా కృషి చేస్తానని సర్పంచ్ కు జిల్లా కలెక్టర్ హామీ**





భువనగిరి,రూరల్ 24సామాజిక తెలంగాణ

యాదాద్రి,భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ని,సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి గత కొద్ది,రోజుల క్రితం కలిసి బిఎన్ తిమ్మాపురం,గ్రామ సమస్యల గురించి వివరించి వినతి పత్రాన్ని,అందించి,మా పునరావాసం నూతన గ్రామాన్ని సందర్శించి సమస్యలను పరిష్కరించాలని కోరగా,సర్పంచ్ ఆహ్వానం మేరకు కలెక్టర్ స్పందించి,బుధవారం పునరా వాస నూతన బిఎన్ తిమ్మాపురం,గ్రామాన్ని అడిషనల్ కలెక్టర్,ఆర్డీఓ తహసీల్దార్,ఇతర శాఖల అధికారులతో కలిసి సందర్శించి,అక్కడ ఉన్న సమస్యలను గురించి సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ కలెక్టర్ తో విన్నవిస్తూ,మా నూతన గ్రామంలో ఎలాంటి మౌలిక,వసతులు ఏర్పాటు చేయకుండా అస్తవ్యస్థంగా కాలనీని ఏర్పాటు చేశారని, గ్రామస్థులు అందరు ఇండ్ల నిర్మాణం చేస్తున్నందున అన్ని రకాల మౌలిక వసతులు, రోడ్లు,నల్లాలు,డ్రైనేజీ,స్కూల్ బిల్డింగ్ నిర్మాణం,హాస్పటల్ వంటి,నిర్మాణాలు త్వరగా నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ముఖ్యంగా,నూతన గ్రామానికి మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నందున మిషన్ భగీరథ వాటర్ సప్లై,చేయాలని కోరారు. అన్ని రకాలుగా నష్టపోయిన మా గ్రామంపై ప్రత్యేక దృష్టి పెట్టి మా సమస్యలు అన్ని పరిష్కరిం చాలని అన్నారు. అదే విధంగా భువనగిరి,మాజీ సింగిల్విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి గ్రామ పెద్దలు గ్రామస్థులు కలెక్టర్ తో మాట్లాడుతూ మా ఇండ్ల నష్టపరిహారం కూడా ప్రభుత్వంతో మాట్లాడి త్వరగా ఇప్పించాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ తక్షణమే స్పందించి అన్ని శాఖల అధికారులను అదేశించి పునరావాసం గ్రామంలో,మౌలిక వసతుల ఏర్పాటుకు త్వరగా కృషి చేయాలని ఆదేశించారు. కాంట్రాక్టర్ మరియు పంచాయతీ రాజ్ శాఖ అధికారులను,పనులు త్వరతగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మరియు మిషన్ భగీరథ అధికారులకు ఫోన్ చేసి అతి త్వరలో,పునరావాసం కాలానికి మిషన్ భగీరథ నీళ్లు సప్లై చేయాలని కోరారు. అలాగే,సెక్టార్ 1 కి ఉన్న రోడ్డు సమస్యను కూడా త్వరలో పరిష్కరించి రోడ్డును అందుబాటులోకి తీసుకు వస్తామని తెలిపారు. ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ఇండ్ల నష్టపరిహారం కూడా త్వరగా ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఇక నుండి మీ పునరావాసం గ్రామం సమస్యలపై,15 రోజులకు ఒకసారి రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి అన్ని సమస్యలు పూర్తి అయ్యేంత వరకు ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,సర్పంచ్ కి గ్రామ పెద్దలకు, గ్రామస్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,మాజీ ఎంపిటిసిలు,మాజీ సర్పం చులు,మాజీ ఉప సర్పం చులు,వార్డు సభ్యులు, గ్రామస్థులు నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు

# తిప్పర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్






నల్గొండ బ్యూరో మార్చి 24 /సామాజిక తెలంగాణ/

ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించే విధంగా పని చేయాలి -- జిల్లా ఎస్పీ నల్లగొండ సబ్ డివిజన్ పరిధిలోని తిప్పర్తి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ రెండు రోజులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పని తీరు, స్టేషన్ పరిధిలోని పరిస్థితులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ మేనేజ్‌మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్ విభాగం, లాక్ అప్, ఎస్. హెచ్. ఓ గది తదితర విభాగాలను జిల్లా ఎస్పీ గారు పరిశీలించి, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న మరియు నమోదైన కేసుల వివరాలు, స్టేషన్ రికార్డులను సమగ్రంగా తనిఖీ చేసి, కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు ఎటువంటి అలసత్వం వహించరాదని సూచించారు. దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్రంగా విచారణ చేసి, చట్ట ప్రకారం నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతిరోజూ తమ పరిధిలోని గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ప్రజా ఫిర్యాదులపై ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణ స్పందన చూపాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బ్లూ కోల్ట్ మరియు పెట్రో కార్ విధుల్లో ఉన్న సిబ్బంది డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతిరోజూ తనిఖీ చేయాలని, స్టేషన్ పరిధిలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి సారించి, మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్ మరియు డయల్ 100 సేవల వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే, అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా, జూదం వంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, శాలిగౌరారం సీఐ కొండల్ రెడ్డి, తిప్పర్తి ఎస్.ఐ శంకర్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శకమైన ఓటరు జాబితా కోసమే ఎస్.ఐ.ఆర్

**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామజిక తెలంగాణ పత్రిక) మార్చి-24

ఓటరు జాబితా పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతోనే ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్.ఐ.ఆర్ ను ఎన్నికల సంఘం చేపట్టిందని,రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇందుకు పూర్తిగా సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులతో పాటు రాజకీయ పార్టీలు నియమించుకునే బి.ఎల్.ఎల పాత్ర కూడా కీలకమని అన్నారు. 1951 నుండి ఇప్పటివరకు 8 సార్లు ఎస్ఐఆర్ జరిగిందని చివరగా 2002 నుండి 2004 వరకు నిర్వహించారని తెలిపారు. ప్రత్యేక సమరణ ద్వారా జాబితాలో నిజమైన ఓటరు కచ్చితంగా ఉంటారని తెలిపారు. డూబ్లికేట్ ఓటర్లతో పాటు మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిపోయిన,రెండు ఓట్లు ఉన్నవాళ్ల ఓట్లు మాత్రమే తొలగిస్తారని తెలిపారు. ఎవరూ అపోహకు గురి కావద్దని సూచించారు. రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను తప్పక నియమించుకోవాలని సూచించారు. ప్రత్యేక సమగ్ర సవరణ తరువాత ఓటు హక్కు రానివారు ఉంటే ఆక్షేపణ చేయవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్,ఆర్డిఓ రమేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.రమణారెడ్డి (బిజెపి),అబ్దుల్లా అసీం, సయ్యద్ బర్కత్ అలీ,సయ్యద్ (ఏఐఎంఐఎం), సాతినేని శ్రీనివాస్ (బిఆర్ఎస్),ఈ.రవీందర్ (టిడిపి), నాంపల్లి శ్రీనివాస్ (బిజెపి),ఎం.వాసుదేవరెడ్డి (సిపిఐఎం)రామిడి తిరుపతిరెడ్డి,వి.నర్సింగం (ఐ.ఎన్.సి) పాల్గొన్నారు.

# ఐరాడ్ అప్లికేషన్‌తో ప్రమాదాలపై కట్టుదిట్టమైన చర్యలు

**వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్.**

**ప్రమాద బాధితులకు ఉచిత చికిత్స, ఇన్సూరెన్స్ బీమాపై అవగాహన**

**ప్రతి ప్రమాదం వెనుక కారణాలను గుర్తించి నివారణ**

**ఎస్సైలు, రైటర్లకు ఐరాడ్ యాప్‌పై శిక్షణ కార్యక్రమం**





ప్రతి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ

వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయం సమావేశ భవనంలో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్. జిల్లాలోని ఎస్సైలకు, రైటర్లకు ఐరాడ్ (ఇంటిగ్రాటెడ్ రోడ్డు ఆక్సిడెంట్ దాటాబేస్ ) అప్లికేషన్ పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐరాడ్ అప్లికేషన్ ద్వారా రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయడం, ప్రమాద స్థలాలను ఖచ్చితంగా గుర్తించడం, డేటా విశ్లేషణ ద్వారా ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టే విధానాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా, ప్రమాదాలపై సమగ్ర సమాచారం సేకరణ ద్వారా బ్లాక్‌స్పాట్స్ గుర్తించి, రోడ్డు భద్రతను పెంపొందించడంతో పాటు రోడ్డు ప్రమాదంలో బాధితులకు ఒకలక్ష, ఐదువేల ఉచిత ఐరాడ్ యాప్ ముఖ్య పాత్ర పోషిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి రోడ్డు ప్రమాదం వెనుక ఉన్న కారణాలను సాంకేతికత ద్వారా గుర్తించడం అత్యంత అవసరం ఐరాడ్ అప్లికేషన్‌ను సమర్ధవంతంగా ఉపయోగించడం ద్వారా ప్రమాదాల నివారణకు సరైన ప్రణాళికలు రూపొందించవచ్చు అని సందర్భంగా తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల పై ఖచ్చితమైన సమాచారం సేకరణలో ఐరాడ్ అప్లికేషన్ కీలక పాత్ర పోషిస్తుందని ప్రతి ప్రమాదాన్ని సమగ్రంగా నమోదు చేయడం ద్వారా భవిష్యత్తులో ప్రమాదాలు తగ్గించే చర్యలు తీసుకోవడం సులభమవుతుందని ప్రమాదంలో గాయపడిన వారికి ప్రభుత్వం అందించే ఇన్సూరెన్స్ బీమా ప్రయోజనాలు మరియు ఉచిత చికిత్స అవకాశాలు గురించి పోలీస్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీసు సిబ్బంది ప్రతి ఘటనను ఖచ్చితంగా నమోదు చేస్తే, రోడ్డు ప్రమాదాలు నివారించి ప్రజల ప్రాణాలను కాపాడటంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పీ బాలాజీ నాయక్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, జిల్లాలోని అన్ని మండలాల ఎస్సైలు, పోలీస్టేషన్ల సి.సి.టి ఎన్ఎస్ రైటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గృహ అవసరాలకు వినియోగించే (డొమెస్టిక్) సిలిండర్లను

**హోటలలో వినియోగించడం చట్ట విరుద్ధం**

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్**



వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ

గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ సిలిండర్ లను వ్యాపార సంస్థలలో మరియు హోటల్ రెస్టారెంట్లలో వినియోగించడం చట్టం నేరం అని సందర్భంగా అధికారులు అన్నారు. ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్ హెచ్చరించారు. సోమవారం వనపర్తి పట్టణంలోని పలు హోటళ్లలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్ తమ బృందంతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోటళ్లలో, గృహ అవసరాల వినియోగానికి ఉద్దేశించిన ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు, హోటళ్లకు, రెస్టారెంట్లకు, బార్లకు, ఉపయోగిస్తున్నట్లు తనిఖీలలో గుర్తించారు. తనిఖీలలో భాగంగా మొత్తం 19 గృహ వినియోగ (డొమెస్టిక్) సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. గృహ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించడం చట్ట విరుద్ధమని, ఇలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లై అధికారులు హెచ్చరించారు. హోటల్ యజమానులు తప్పనిసరిగా వాణిజ్య (కమర్షియల్) సిలిండర్లను మాత్రమే ఉపయోగించాలని సూచిస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుబడి ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. ఎలాంటి వ్యాపార సంస్థలు ఎవరైనా డొమెస్టిక్ సిలిండర్లు వాడితే వారిపై, కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా సివిల్ సప్లై అధికారులు వాణిజ్య సంస్థలకు, హోటళ్లకు, రెస్టారెంట్లకు, బార్లకు, వివిధ వాణిజ్య సంస్థలకు హెచ్చరికలు జారీ చేశారు.

# మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

**వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపీఎస్**

**కోర్టు కఠిన తీర్పు నేరస్తులకు గట్టి హెచ్చరిక**

**పోలీసుల సమర్థ దర్యాప్తుతో న్యాయం సాధ్యం**

వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ

మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిపై నేరం రుజువు కావడంతో, వనపర్తి జిల్లా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.30,000 జరిమానా విధిస్తూ ఈ రోజు (24-03-2026) కఠిన తీర్పునిచ్చారు అని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్. తెలిపారు. కేసు వివరాలు వనపర్తి జిల్లా గోపాల్‌పేట్ మండలం లోని లక్ష్మితాండాకు చెందిన ఒక మైనర్ బాలిక (9వ తరగతి) ఒంటరిగా నడుచుకుంటూ వెళు తున్న సమయంలో, అదే తండాకు చెందిన నిందితుడు ఆమెను బలవంతంగా గ్రామం బయటకు తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. బాలిక కనిపించకపోవడంతో తల్లిదండ్రులు వెతుకుతూ వెళ్లగా, గుట్ట దగ్గర ఏడుస్తూ ఉన్న బాలికను కనుగొన్నారు. జరిగిన ఘటనను బాలిక తన తల్లికి వివరించగా, తల్లి వెంటనే 27-02-2020న గోపాల్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వెంటనే కేసు నమోదు చేసిన గోపాల్‌పేట్ ఎస్సై రామన్ గౌడ్, అప్పటి సీఐ సూర్య నాయక్, ఆధ్వర్యంలో సమగ్ర దర్యాప్తు సాంకేతిక ఆధారాలు, బాధితురాలి వాంగ్మూలం నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. ప్రస్తుత సీఐ రత్నం, ఎస్సై జగన్, కోర్టు లైజనింగ్ అధికారి, సిబ్బంది సమన్వయంతో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి కేసును బలపరిచారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసచారి సమర్ధవంతంగా వాదనలు వినిపించడంతో, నేరం నిరూపితమైందని కోర్టు నిర్ధారించి కఠిన శిక్ష విధించింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజాన్ని కుదిపేసే నేరాలకు పాల్పడిన వారిపై కోర్టులు కఠిన శిక్షలు విధించడం వల్ల నేరస్తుల్లో భయం పెరుగుతుంది. ఇలాంటి తీర్పులు సమాజానికి రక్షణ కవచంలా పనిచేస్తాయి. నేరం చేయాలనే ఆలోచనకే భయపడేలా న్యాయవ్యవస్థ వ్యవహరిస్తోంది. బాధితులకు న్యాయం అందించడంలో పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారు. ప్రజలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకుండా, ఏ అన్యాయం జరిగినా వెంటనే పోలీసులను సంప్రదించాలి. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటానికి కృషి చేసిన పోలీసు అధికారులను పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు సిబ్బందిఅందరినీ జిల్లా ఎస్పీ అభినందించారు

# ఒలంపియాడ్ సత్తాచాటిన శ్రీ చైతన్య విద్యార్థులు



మార్చి సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

రామగుండం పారిశ్రామిక ప్రాంతములోని ఆర్.ఎఫ్.సి.యల్ టౌన్షిప్ నందుగల శ్రీ చైతన్యపాఠశాల విద్యార్థులు ఐ.ఎన్.టి.యస్.ఓ లెవల్-2 పరీక్షలో అద్భుతమైన ప్రతిభకనబరిచిన విద్యార్థులకు కంపెనీ అధికారుల చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేయటం జరగింది. గ్రాండ్ ప్రైజ్ లాప్ టాప్ ఎ.ఆధ్యహృతి మొదటి బహుమతులు కళ్యాణ్ వసంత్ (9వ తరగతి), పి. ఆరాధ్య సురేష్ రాథోడ్ (4వ తరగతి) లకు ట్యాబ్లు ఆర్. శ్రీమాన్విత్ (8వ తరగతి), టి. జాన్వి (6వ తరగతి) లకు 2వ బహుమతులుగా స్మార్ట్ వాచలు, ఎం. అశ్వత్ (7వ తరగతి), ఙాఱుఙఝ ఛీఝఎంష్ట్ర రెడ్ బోల్ట్ బ్యాగ్లు 3వ బహుమతులుగా, షేక్ రెహాన్ (10వ తరగతి), ఎ.విహాన్ (3వ తరగతి), జాన్విక రెడ్డి (3వ తరగతి) లకు 4వ బహుమతిగా స్పోర్ట్స్ వాచ్ లు, బి సృహన్ పటేల్ (6వ తరగతి), జి మోక్షిత్ (5వ తరగతి), డి.అన్విత్ (4వ తరగతి)లకు 5వ బహుమతులుగా లంచ్ బాక్స్ లు ఆర్.ఎఫ్.సి.యల్ జజూా సంజీవ్ గులాటి, యూనిట్ బాధ్యులు ఎస్.కే. జిందాల్ గారి చేతులమీదుగా ప్రధానం చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జజూా సంజీవ్ గులాటి విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు చదువుతో పాటు పోటీపరీక్షలు ఎదుర్కొనేందుకు ఎల్లవేళల సంసిద్ధంగా ఉండి, విద్యార్థులు సమగ్ర అభివృద్ధి కొరకు పాటు పడుతూ ఎల్లప్పుడు తమకు ఎదురయ్యే సమస్యలను సవాళు ళ్లుగా స్వీకరించి గురువుల సహాయ సహకారంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. బహుమతులు పొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ రవి కుమార్ , అధ్యాపకబృందం తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతము చేసారు.

## మక్తల్ ప్రాంతంలో 800 మెగా వాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి జెన్కో అధికారులు స్థల పరిశీలన





మక్తల్ మార్చి 24 ( సామాజిక తెలంగాణ )

మక్తల్ నియోజకవర్గం లో థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు పరిశీలించాల్సిందిగా గత కాబినెట్ సమావేశం లో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే దీనిలో భాగంగా ఈ రోజు జెన్కో అధికారులు మక్తల్ నియోజకవర్గం కృష్ణా మండల ప్రాంతం లో పర్యటించి ప్లాంట్ ఏర్పాటు పై సాధ్యాసాధ్యాలను వారు పరిశీలించారు మక్తల్ లో కొత్తగా ఏర్పాటు చేయనున్న థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది 2030 నాటికి విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రతిపాదన తెరపైకి వచ్చింది తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులలో మక్తల్ ప్రాంతంలో ఒకటి భవిష్యత్తు విద్యుత్ అవసరాల కోసం ముఖ్యంగా 2030 నాటికి 6 వేల మెగావాట్ల డిమాండ్ అంచనాలతో ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం పరిశీలిస్తోంది ఈ స్థల పరిశీలనలో జెన్కో (ఎస్ ఇ) రామకృష్ణా రెడ్డి ( ఇ ఇ ) నవీన్ (ఏ డి ఇ ) గంగారామ్ రాష్ట్ర మంత్రి డా వాకిటి శ్రీహరి గారి వ్యక్తిగత కార్యదర్శి వినోద్ కుమార్ కృష్ణా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజప్ప గౌడ మక్తల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గణేష్ కుమార్ సర్పంచ్ నగేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓబులేష్ బీరప్ప గౌడ నాగేశ్వరరావు కట్టా సురేష్ గుప్తా గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమ రవాణా చేస్తే కఠినమైన చర్యలు

**దోమ మండల ఎస్సై వసంత్ జాదవ్**




సామాజిక తెలంగాణ దోమ మండలం మార్చి24

జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు దోమ మండల పరిధిలో ఎవరైనా అనుమతి లేకుండా ఇసుక, కలప, ఎర్రమట్టి కానీ అక్రమంగా రవాణా చేపడితే అట్టి వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని దోమ మండల ఎస్సై వసంత్ జాదవ్ తెలిపారు.

### సామాజిక తెలంగాణ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రాజు నాయక్.



**శంకర్పల్లి రంగారెడ్డి జిల్లా 24, మార్చ్ ( సామాజిక తెలంగాణ ).** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా పనిచేస్తూ సామాజభివృద్ధికి మీడియా కీలక పాత్ర పోషించాలని శంకర్పల్లి మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రాజు నాయక్. సోమవారం రోజున సామాజిక తెలంగాణ దినపత్రిక 2026 క్యాలెండర్ ను తన నివాసంలో ఆవిష్కరించారు. వాస్తవాలను నిర్భయంగా వెలికి తీసి నిస్వార్థంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారం ప్రయత్నం కేసులో

**నిందితునికి 7 ఏళ్ల జైలు శిక్ష రూ, 20,000 జరిమానా**

**వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్**

**వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ**

మహిళలపై, చిన్నారులపై నేరాలకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు తప్పవు న్యాయం జరిగే వరకు పోలీసుల కృషి నిరంతరం కొనసాగుతుంది. వివరాల్లోకి వెళితే గోపాల్‌పేట్ మండలం, ఏదుల గ్రామం 31-10-2023 రాత్రి, బాధిత మైనర్ బాలిక తన పొలం వద్ద మోటర్ ఆఫ్ చేసి ఇంటికి తిరిగి వస్తుండగా, అదే గ్రామానికి చెందిన నిందితుడు సింగం శివుడు (తండ్రి: పుల్లయ్య) బలవంతంగా ఆమెను పక్కకు తీసుకెళ్లి అత్యాచారానికి యత్నించాడు. బాధితురాలు ధైర్యంగా ప్రతిఘటించి అక్కడి నుండి తప్పించుకొని, అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. గోపాల్ పేట్ ఎస్సై, వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి సమగ్ర విచారణ చేపట్టి ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు సేకరించి సంఘటన స్థల పరిశీలించి సాంకేతిక ఆధారాల సేకరణ నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. శ్రీనివాసాచారి బలమైన వాదనలు వినిపించగా, కేసు పూర్వాపరాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత నిందితునికి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష పాటు 20,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో సమర్థవంతంగా పనిచేసిన ప్రస్తుత ఎస్సై జగన్, కోర్టు లైజనింగ్ అధికారి, కె. సత్యంకోర్టు కానిస్టేబుల్ రమేష్ నాయక్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, అందరినీ జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల భద్రత మా మొదటి ప్రాధాన్యత. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలి -- పోలీసు శాఖ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని సమాజంలో నేరాలకు తావులేకుండా అందరూ చట్టానికి లోబడి సహకరించాలి.

# ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

**ఫోటో క్యాప్చర్ విధానం వెంటనే రద్దు చేయాలి**

**ఆరువారాల కూలీ డబ్బులు వెటర్న చెల్లించాలి**

**సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జి సాయిలు**




**తెలంగాణ ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ప్రేమ్:-**

ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని విబిజీ రాజు చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కూలీల ఫోటో క్యాప్చర్ విధానం రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి సాయిలు అన్నారు ఈ సందర్భంగా జోగుపేట ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫోటో క్యాప్చర్ విధానం వల్ల అనేకమంది కూలీల ఫోటో రాకపోవడంతో ఇంటి వద్దనే ఉండే పరిస్థితిని తక్షణమే ఫోటో క్యాప్చర్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు గత 8 వారాలుగా కూలీలు పనిచేస్తున్న డబ్బులు చెల్లించడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇది చాలా దుర్మార్గం అని అన్నారు కూలీలకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వాలు కూలీల పట్ల శాపంగా మారాయని మీరు చాలా దుర్మార్గం అని అన్నారు కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు బడ్జెట్ కేటాయించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించిందని తద్వారా ఉపాధిని కూలీలకు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నదని ధ్వజమెత్తారు ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు అందించాలని ప్రథమ చికిత్స అందుబాటులో ఉంచాలని, పాత పద్ధతిలోనే యధావిధిగా కొనసాగించి పని ప్రదేశాల్లో టెంటు మంచినీరు మెడికల్ కిడ్స్ వంటి సౌకర్యాలు కల్పించాలని రోజు కూలి 600 చెల్లించాలని డిమాండ్ చేశారు ఫోటో క్యాప్చర్ విధానం రద్దు చేయకపోతే కూలీల తరపున పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం అందోల్ డివిజన్ కార్యదర్శి డివిద్యసాగర్ ప్రభాకర్ జనార్దన్ సత్యం కూలీలు తదితరులు పాల్గొన్నారు

# డా. రాజేశంకు ద బెస్ట్ టీవీ ఎలిమినేషన్ అవార్డు 2026 ప్రధానం

**బషీర్ బాగ్, మార్చి 24 (సామాజిక తెలంగాణ):**




ప్రపంచ వ్యాప్తంగా క్షయ వ్యాధి ఒక ముఖ్యమైన ఆరోగ్య సవాలుగా కొనసాగుతుందని హైకోర్టు మాజీ న్యాయమూర్తి, తెలంగాణ అడ్మినిస్ట్రేటివ్ కోర్ట్ మాజీ చైర్మన్ న్యాయమూర్తి జస్టిస్ వామన్ రావు అన్నారు. మంగళవారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో కోటీలోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్ సర్వీసెస్ క్యాంపస్ లోని రాష్ట్ర క్షేయ వ్యాధి నియంత్రణ కార్యాలయంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని క్షయ వ్యాధిపై ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. క్షయ వ్యాధిని అంతం చేయడం సాధ్యమేనని అయితే ముందస్తు రోగ నివారణ, సమర్థవంతమైన చికిత్స సమాజ భాగస్వామ్యం ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర క్షయవ్యాధి నియంత్రణ అధికారి, జాయింట్ డైరెక్టర్ క్షయ వ్యాధి ట్రైనింగ్, డిమాండ్ స్టేషన్ సెంటర్ డాక్టర్ ఆడేపు రాజేశం మాట్లాడుతూ రెండు మూడు వారాల కంటే ఎక్కువ కాలం ఉండే దగ్గు, రక్తంతో కూడిన కఫం, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గటం, సాయంత్రం వేళ జ్వరం అలసట రావడం, ఊపిరితిత్తు లలో చాతి నొప్పి శ్వాసకోశ శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడం వీటిని క్షయ వ్యాధి లక్షణాలని దీనిని ఆరు నెలలు క్రమం తప్పకుండా ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఇచ్చే మందులను వాడితే నయమవుతుందని ఉదాహరణలతో వివరించారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ క్షయ వ్యాధి బారిన పడినవారు సరిగా గుర్తించకపోవడం, వైద్యుల సలహాలు పాటించకపోవడం, సరైన చికిత్స తీసుకోకపోవడం వంటి కారణాలతో మళ్లీ వ్యాప్తి చెందుతుందని, క్షయ వ్యాధి నివారణకై ప్రభుత్వం ఆసుపత్రుల్లో ఉచితంగా ఔషధాలు అందరికీ సరఫరా చేస్తున్నారని వివరించారు.. గత 25 సంవత్సరాలుగా క్షయ వ్యాధి నియంత్రణకై కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర క్షయ వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ ఏ రాజేశం కు ద బెస్ట్ టిబి ఎలిమినేషన్ అవార్డు 2026( ఉత్తమ క్షయ వ్యాధి నియంత్రణ అధికారి అవార్డు 2026) ను జస్టిస్ వామన్ రావు శాలువా, పూలమాల, జ్ఞాపిక మరియు ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించి అవార్డు ప్రధానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లు వైద్య సిబ్బంది డాక్టర్ ఆదిత్య, నీరజ, జితేంద్ర, రవికుమార్, శ్రీనివాస్,టిసిసి కోఆర్డినేటర్లు శ్రీజి, వేణుగోపాల్ బిచ్చుకారి సూర్య తదితరులు పాల్గొన్నారు.

# జూరాల ప్రాజెక్టు ఆయకట్టుకు క్రాఫ్ హాలిడే





**పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఆయకట్టుకు సాగునీటితో జలకళ.**

**తెలంగాణ ఉద్యమం తర్వాతనే సాగునీటి ప్రాజెక్టులకు మోక్షం.**

**మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి.**

**సామాజిక తెలంగాణ వనపర్తి మండలం న్యూస్ ప్రతినిధి.**

కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పరిధిలోని గుడిపల్లి రిజర్వాయర్ ను రైతులతో కలిసి సందర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కామెంట్స్..

కల్వకుర్తి పరిధిలో పంటలకు మరో నలబై ఐదు రోజులు నీళ్లు ఇవ్వాల్సి ఉంటుంది.. శ్రీశైలం నీటిని చుక్క చుక్క సద్వినియోగం చేసుకోవాలి. అన్ని ప్రాంతాలకు సమానంగా నీళ్ళు ఇవ్వాలి..

కల్వకుర్తి మోటర్ లతో 240 రోజులపాటు నీటిని పంపింగ్ చేయొచ్చు..పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ను అదే లెవెల్ లో చేపట్టినం శ్రీశైలం లో బురద వచ్చే వరకు నీటిని తోడే అవకాశం ఉంటుంది..డెడ్ స్టోరేజ్ వరకు నీటిని పంపింగ్ చేయవచ్చు..పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ జూరాల వద్ద చేపడితే నీటిని పంపింగ్ చేయలేం..శ్రీశైలం నుండి నలభై ఐదు రోజుల్లో తొంబై టీ ఏం సి లు ఎత్తి పోయవచ్చు..నీళ్ళు లేని చోట పాలమూరు సోర్స్ పెట్టమని అంటారు.నీళ్ళు వున్న శ్రీశైలం ను ఆంధ్రాకు ధార దత్తం



చేయడానికి అలా మాట్లాడుతారు..కల్వకుర్తి పంపింగ్ ఇవాల్టి కి కొనసాగుతుంది..పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ నుండి కూడా మార్చి ఆఖరు వరకు పంపింగ్ చేయొచ్చు...పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ను పడావు పెట్టింది. ఉమ్మడి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడం లక్ష్యంగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు శ్రీకారం. మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ అసంపూర్తిగా ఉన్న కె.ఎల్. ఐ ప్రాజెక్ట్ పథకానికి 3వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఎలక్ట్రో మెకానికల్ వర్క్స్ టన్నులు,కాల్వలు,పవర్ లైన్స్,సర్జుఫుల్,పంపు హౌజులు,మోటార్స్ పూర్తి చేసి 4లక్షల ఎకరాలకు సాగు నీళ్లు మరియు కాల్వల ద్వారా,భూగర్భ జలాలు ద్వారా మరో లక్ష ఎకరాలకు మొత్తం 5లక్షల ఎకరాలకు సాగు నీళ్లు అందించారని అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో మిగిలిన 35లక్షల ఎకరాల కు సాగు నీళు అందించి రైతులను రాజులను చేయాలన్న సంకల్పంతో కె.సి.ఆర్ గారు నీటి లభ్యత ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు దగ్గర పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని నిరంజన్ రెడ్డిఅన్నారు. 90శాతం పూర్తి అయిన పాలమూరు రంగారెడ్డి తట్టెడు మట్టి తీయకుండా పడావు పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని విమర్శించారు. 27వేల ఎకరాల భూసేకరణ జరిపి 32వేలకోట్ల ఖర్చు చేసి 27వేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లించి నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. కేవలం 1000కోట్లు ఖర్చు చేసి 10శాతం పనులు పూర్తి చేయకుండా కాంగ్రెస్ నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. పాలమూరు బిడ్డగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పడావు పట్టడమే కాకుండా రేవంత్ దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. నీటి లభ్యత లేనిజూరాల దగ్గర పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం చేయాలని చెప్పడం రైతులను మోసం చేయడం కోసమేనని నిరంజన్ రెడ్డి దుయ్యబట్టారు. నిరంజన్ రెడ్డి గారి వెంటగట్టు యాదవ్ వాకిటి శ్రీధర్,నందిమల్ల.అశోక్ ,భీమయ్య,సురేందర్ రెడ్డి,శివరామ్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,రఘుపతి రెడ్డి,వనం.రాములు, పృథ్వీ రాజ్,బి.బాలరాజు,వేణు యాదవ్,తిరుపతయ్య, మాణిక్యం, ధర్మా నాయక్, మురళీ సాగర్,ప్రేమ్ నాథ్ రెడ్డి,సూర్యవంశం .గిరి,ఇమ్రాన్,హేమంత్ ముదిరాజ్,స్వాతి హరిబాబు,బాబు నాయక్, తదితరులు ఉన్నారు.

# మహిళా సంఘం డబ్బులు డ్రా చేసి ఆర్పీల పైన వెంటనే చర్యలు తీసుకోవాలి

**బట్టుపల్లి అనురా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి**

**భువనగిరి,మార్చ్ 24 సామాజిక తెలంగాణ**

భువనగిరి పట్టణంలో మహిళా సంఘాలడబ్బులను సభ్యులకు తెలియకుండా డ్రా చేసుకొని సొంతంగా వాడుకున్న ఆర్పీల పైన చర్యలు తీసుకోవాలి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ మేనేజర్ కి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ,మహిళా సంఘం సభ్యులకు



తెలియకుండా ఆర్పీలు డబ్బులు డ్రా చేయండి చాలా దుర్మార్గమైందని పొదుపులో లోను,తీసుకున్నప్పుడు సభ్యుల వ్యక్తిగత అకౌంట్ లోకి డబ్బులు,వెయ్యాలని అలా వెయ్యకుండా ఆర్పి లు డబ్బులు మొత్తం వారికి తెలియకుండా డ్రా చేయడం ఇందులో బ్యాంక్ మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్ లా హస్తం కూడా ఉన్నదని,2023లో లోన్ తీసుకుంటే ఇప్పటివరకు సంఘంలోని సభ్యులు డబ్బులు కడత లేరని బ్యాంక్,వాళ్ళు సభ్యులకు తెలుపకుండా అలాగే,మెప్మా ఆఫీసర్లకు కూడా తెలియజేయక పోవడం తప్పు అని వెంటనే ఆర్పీల పైన ఫీల్డ్ ఆఫీసర్ మేనేజర్ల పైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ అధ్యక్షురాలు మాయ రాణి, సహాయ కార్యదర్శి మాటూరి కవిత,ఐద్వా నాయకురాలు గద్దె లత, గౌటు మంగ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి ఎంతో గొప్పది మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

మార్చి 24 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)
మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ తాము ఎందులోను తీసిపోమని నిరూపిస్తున్నారని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం సనత్ నగర్ లోని మోడల్ కాలనీ కమిటీ హాల్ లో సనత్ నగర్ కు చెందిన బిఆర్ఎస్ సీనియర్ మహిళా నేత పెరుమాళ్ళ నాగమణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమెన్స్ ఎంపవర్ మెంట్స్ అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని మాట్లాడుతూ విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయం, సమాజ సేవ రంగం ఏదైనా పురుషులతో సమానంగా మహిళలు తమ సత్తా చాటుతున్నారని, మహిళా శక్తి ఎంతో గొప్పదని రుజువు చేస్తున్నారని అన్నారు. రాబోయే రోజులలో పార్లమెంట్, అసెంబ్లీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు కానున్నదని, మహిళలకు రాజకీయంగా మరిన్ని అవకాశాలు లభిస్తాయని చెప్పారు. మహిళలు తమ ఇరుగు పొరుగు




మహిళలతో తరచుగా సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా తెలియని విషయాలను తెలుసుకోవాలని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని మహిళలు తమకు తోచిన మేరకు వివిధ రకాల సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అభినందించారు. మీరు చేపట్టే కార్యక్రమాలకు నా సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. అనంతరం వివిధ రంగాలలో ప్రతిభ కనబర్చిన మహిళలకు అవార్డ్ లను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన పెరుమాళ్ళ నాగమణినీ ప్రత్యేకంగా అభినందించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఉమెన్స్ కోపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండారు శోభారాణి, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, నిర్వాహకులు నాగమణి, జంపాని పికిల్స్ అధినేత మనీ జంపానీ , శ్రీమాతా సేవా సమితి వ్యవస్థాపకురాలు కుసుమ విజయ,ఝాన్సీ రాణి, శ్రీదేవి, హారిక, హరిత, ఉమారాణి ఆర్టిస్ట్ అండ్ యాంకర్ భాను, నవనీత, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సురేష్ గౌడ్, భోగి బాలరాజ్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కూతురు నరసింహ, హరి సింగ్ జాదవ్ కట్ట బలరాం, కొత్తపల్లి అర్జున్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 1 కోటి 15 లక్షల కుటుంబాలకు ఈ పథకం ఒక వరం

**బిఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు థోండి రమణ**

ఆర్మూర్,మార్చి 24 (సామాజిక తెలంగాణ):
ఓ బి సి సెల్ పట్టణ అధ్యక్షులు దొండీ రమణ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026-2027 వార్షిక బడ్జెట్ లో ప్రజలకు పలు నూతన పథకాలలో ఆకర్షవంతమైనటువంటి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ఉచిత పథకం తీసుకురావడం ఈ పథకానికి 2026-2027 బడ్జెట్ ప్రతిపాదనలో 4 వేలు కోట్లు కేటాయిస్తూ ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో సుమారు 1 కోటి 15 లక్షల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడం ఒక చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు.ఈ నూతన పథకం,సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి ద్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పేద,ధనిక,మధ్య తరగతి అనే తేడా లేకుండా ప్రతి కుటుంబానికి 5 లక్షల జీవిత ఉచిత బీమాను కుటుంబంలో సంపాదించే కుటుంబ పెద్ద దురదృష్టవశాత్తు మరణిస్తే కుటుంబం రోడ్డున



పడకుండా ఆర్థిక ఇబ్బందులలో చిక్కకుండా ఆ కష్ట పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబానికి అండగా ఇందిరమ్మ కుటుంబ జీవిత ఉచిత బీమా నూతన పథకం ద్వారా 5 లక్షల రూపాయలు తో ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పిస్తూ రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలకు భరోసాగా రాష్ట్రంలో 1 కోటి 15 లక్షల కుటుంబాలకు ఈ పథకం ఒక వరం లాంటిదని అన్నారు. ఈ నూతన పథకాన్ని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నా ఇందిరమ్మ కుటుంబ జీవిత ఉచిత నూతన బీమా పథకాన్ని ప్రారంభించడం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు.ఈ నూతన పథకాన్ని రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి,గ్రామం, పట్టణాలలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబం జీవిత ఉచిత బీమా పథకం పూర్తిస్థాయిలో అందేటట్లు చరిత్రలో నిలిచిపోయేటట్లుగా ఈ పథకానికి విధి విధానాలను రూపకల్పన చేస్తూ దేశంలోనే చారిత్రాత్మక పథకంగా నిలిచిపోయేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత ఉచిత బీమా నూతన పథకం ఎంతో హర్షనీయం అని ఈ సందర్భంగ ఓ బి సి సెల్ పట్టణ అధ్యక్షులు థోండి రమణ అన్నారు.ఈ నూతన పథకాన్ని ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,డిప్యూటీ సీఎం,ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క కు తెలంగాణ ప్రజల తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు ఓ బి సి సెల్ పట్టణఅధ్యక్షులు దొండి రమణ తెలిపారు.

# గౌడ సంఘం ఐక్యతకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపు

**సర్దార్ సర్వాయి పాపన్న మార్గంలో నడవాలని సూచన**
**ఆత్మగౌరవం, ధైర్యం, పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపు**

షాద్ నగర్, మార్చి 24 (సామాజిక తెలంగాణ)
గ్రేటర్ హైదరాబాద్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని తొండుపల్లి గ్రామంలోని ఎంఎస్ గార్డెన్‌లో గౌడ మహాసభ ఘనంగా జరిగింది. శంషాబాద్ మండలంలోని ప్రతి గ్రామం నుండి గౌడ సంఘం నాయకులు, సభ్యులు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేశారు.ముఖ్య అతిథిగా హాజరైన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, గౌడ సమాజం ఐక్యతే బలమని, ఐక్యంగా ఉంటేనే సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన మార్గంలో నడుస్తూ గౌడ సంఘం తమ సమస్యలను తామే పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గురించి వివరిస్తూ, తెలంగాణ ప్రాంతంలో సాధారణ కుటుంబంలో జన్మించి రాజుల అణచివేతకు ఎదురొడ్డి పోరాడిన మహా వీరుడని కొనియాడారు.పూర్వపు వరంగల్ జిల్లా, ప్రస్తుత జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామంలో జన్మించిన పాపన్న గౌడ్ చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయి తల్లి సర్వమ్మ ఆధ్వర్యంలో పెరిగారని తెలిపారు. పశువులు కాస్తూ సమాజంలోని అన్యాయాలను





గమనించి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాటం ప్రారంభించిన గొప్ప నాయకుడిగా ఆయనను అభివర్ణించారు.శివభక్తుడిగా, ఎల్లమ్మపై అపార భక్తితో జీవించిన పాపన్న గౌడ్, ఆ కాలంలో పాలకులు విధించిన కఠిన పన్నులు, శిస్తులు, ముఖ్యంగా గౌడ కులంపై జరిగిన అన్యాయాలకు ఎదురు తిరిగి ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడారని పేర్కొన్నారు. ఆయన జీవితం ఐక్యత, ధైర్యం, స్వాభిమాన పోరాటానికి నిదర్శనమని, అదే మార్గంలో నడుస్తూ గౌడ సమాజం ముందుకు సాగాలని సూచించారు.గౌడ సంఘానికి ఎదురవుతున్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు తాను ముందుండి ప్రభుత్వంతో చర్చించి న్యాయం చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాజకీయాలు వేరైనా గౌడ కులం ఒక్కటేనని, సోదర భావంతో కలిసిమెలిసి ఉంటేనే అభివృద్ధి సాధ్యమని సభలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు.ఈ మహాసభలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేణు గౌడ్, ముద్దగోని వేణు గౌడ్, దూడల వెంకటేష్ గౌడ్, పంతంగి విట్టల్, కళ్లెం నరసింహ గౌడ్, గొరిగే నందరాజు గౌడ్, సరికొండ కర్ణాకర్ గౌడ్, దేవులపల్లి సుధాకర్ గౌడ్, సిద్దులు గౌడ్, శ్రీధర్ గౌడ్,ఎలిజాల భాస్కర్ గౌడ్, చేగురి వేమా గౌడ్, గొరిగే శేఖర్ గౌడ్, బత్తిన రఘురాం గౌడ్, వెలిజాల సాయినాథ్ గౌడ్, దేవులపల్లి కార్తీక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.గౌడ సమాజం ఐక్యతతో ముందుకు సాగి సకల శ్రేయస్సు సాధించాలని ఆకాంక్ష వ్యక్తమైంది.

# నారాయణ పాఠశాలలో ఘనంగా జరిగిన గ్రాడ్యుయేషన్- డే- వేడుకలు




మార్చి 24 విజయనగర కాలనీ (సామాజిక తెలంగాణ)
విజయనగర్ కాలనీ బ్రాంచ్ నారాయణ పాఠశాలలో ప్రాథమిక తరగతులకు చెందిన విద్యార్థులు గ్రాడ్యుయేషన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులు వారి విద్యా సంవత్సరాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని వాటికి వీడ్కోలు పలుకుతూ పై తరగతులకు ప్రమోట్ అవుతున్న సందర్భంగా ఈ వేడుకలను జరుపుకున్నారు, ఫ్రీ ప్రైమరీ విద్యార్థులు ఈ చాంప్స్ విద్యార్థులు హై స్కూల్ కు ప్రమోట్ అయ్యారు ఈ సందర్భంగా విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో వారి ఉపన్యాసాల ద్వారా మనోభావాలను వ్యక్తపరిచారు, అలాగే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు, విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలు ప్రతిభ విశేషాలను మెచ్చుకొని వారిని అభినందించారు, ఈ కార్యక్రమంలో జిఎం గోపాల్ రెడ్డి, ఏజిఎం శ్రీనివాస్ రెడ్డి, ఈ - చాంప్స్- కో- ఆర్డినేటర్ ఫర్జానా ఈ - కిడ్స్ కోఆర్డినేటర్ రష్మిక, ప్రిన్సిపాల్ నూరిన్ ఫాతిమా, హై స్కూల్ ఎ.డి. శ్రీకాంత్, ఉపాధ్యాయ బృందం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు

# అంగరంగ వైభవంగా జోగినాథ స్వామి గరుడ గంగ స్నానం

**భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణ, పల్లకి సేవా**
**పల్లకి సేవ నిర్వహిస్తున్న భక్తులు**







సామాజిక తెలంగాణ ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ప్రేమ్:-
అందోల్ జోగిపేట మున్సిపల్ పట్టణంలోని శ్రీ జోగినాథ స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయం వద్ద గణపతి పూజ, గరుడ గంగ స్నానం వంటి కార్య క్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణం లోని శ్రీ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయం వద్ద నుండీ పల్లకీ సేవను పుర వీధుల గుండా మంజీరా నది తీర ప్రాంతంకు తీసుకెళ్ళి ఆలయ అర్చకులు మడుపతి బద్రప్ప, సిద్ధేశ్వరప్ప, సదాప్ప, జంగం వీరేశం మంజీర జలాలతో శ్రీ జోగినాథ స్వామి వారి ఉత్సవ మూర్తిని, నందీశ్వర విగ్రహం, భటు ల విగ్రహాలు జలాభిషేకం చేసి ప్రత్యేక పూజ కార్య క్రమాలు నిర్వహించారు. ఆలయ వద్ద గణపతి హోమం వంటి పూజలు నిర్వహించారు. హాజరైన భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు. ఉద యం 5 గంటలకు ఆలయం వద్ద గిరి ప్రదక్షిణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ కృష్ణరెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, మాజీ ఎంపీపీ రామ గౌడ్, రథోత్సవ కమిటీ సభ్యులు చాపల వెంకటేశం, బి.ప్రేమ్ కుమార్, టి.పాండు రంగం, పీట,లక్ష్మణ్, కొత్త శ్రీశైలం, బిర్ల శంకర్, బెలూరి రవీందర్, జంగం శివ కుమార్, అల్లే గోపాల్, నాగులపల్లి జోగయ్య, జలగరి యాదగిరి, మత్స్య కార్మిక సంఘం సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సీ హోదా రద్దు

**సుప్రీంకోర్టు సంచలన తీర్పు**



నకిరేకల్ మార్చి 24 సామాజిక తెలంగాణ దినపత్రిక
ఈరోజు జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజారియా ధర్మసనం సంచలన తీర్పు గుంటూరు జిల్లా పిట్టలవానిపాలెంలో పాస్టర్‌గా పనిచేస్తున్న వ్యక్తిపై జరిగిన దాడిపై అట్రాసిటీ కేసు నమోదు బాధితుడు దశాబ్ద కాలంగా పాస్టర్‌గా ఉంటున్నారని, ఘటన జరిగిన సమయంలోనూ ప్రార్ధనలు చేస్తున్నారని గుర్తించిన కోర్టుక్రైస్తవ మతంలో కుల వ్యవస్థకు తావులేదని, కాబట్టి అట్రాసిటీ చట్టం కింద ఫిర్యాదు చేసే హక్కు ఉండదని కోర్టు స్పష్టీకరణ ఇచ్చిన కుల ధ్రువీకరణ పత్రం ఉన్నప్పటికీ, మత మార్పిడి తర్వాత ఆ రక్షణ పొందేందుకు అర్హత ఉండదని తెచ్చిన సుప్రీం

## జిల్లాలో ఉన్న పరిశ్రమలు భద్రతా నిబంధనలు సక్రమంగా పాటించాలి

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట ప్రతినిధి : మార్చి 24, (సామాజిక తెలంగాణ)**
జిల్లాలో ఉన్న పరిశ్రమలు భద్రతా నిబంధనలు సక్రమంగా పాటించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పరిశ్రమలు తమ పరిశ్రమలలోని యంత్రాల సేఫ్టీ క్రమం తప్పకుండా పాటించవలసిందిగా ఆదేశించారు. తమ వద్ద పనిచేసే కార్మికుల భద్రతకు అగ్ర ప్రాధాన్యత ఇవ్వ వలసిందిగా ఆదేశించారు. అన్ని పరిశ్రమలు అధికారులతో కలిసి, తమ కార్మికుల, ప్రజల భద్రతకు ఎలాంటి భంగం కలగకుండా పనిచేయాలని ఆదేశించారు.ఎస్పీ కె నర్సింహ మాట్లాడుతూ పరిశ్రమలలో సి సి కెమెరా లు ఏర్పాటు చేయాలని మరియు తమ పరిశ్రమలో నడిచే భారీ వాహనాల డ్రైవర్లకు సేఫ్టీ ట్రైనింగ్ ఇవ్వవలసిందిగా ఆదేశించారు.ఈ సమావేశం లో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ టి. సీతారాం, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ బి. యాదగిరి, డి.పి.ఓ. కె. యాదగిరి , యస్. సి డెవలప్మెంట్ అధికారి దయానంద రాణి, యస్. టి డెవలప్మెంట్ అధికారి కె. శంకర్, ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ శ్రీదేవి గారు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 11 వ వార్డు అభివృద్ధి కొరకు నిరంతరం

**శ్రమిస్తున్న వార్డు కార్పొరేటర్ (కారంగుల రమ్య) దాసరి విజయ్**



**మార్చి సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**
ఈరోజు స్థానిక సంజయ్ నగర్ ఏరియానుండి 5 ఇంక్లైన్ లైన్ మెయిన్ రోడ్డు వరకు ఎన్నికల్లో ఇచ్చిన మాటకు వార్డును అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తూ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరా 11 డివిజన్ సంజీవ్ నగర్ నుండి 5 ఇంక్లైన్ మెయిన్ రోడ్ అభివృద్ధిలో భాగంగా కార్పొరేటర్ (కారంగుల రమ్య) దాసరి విజయ్ కుమార్ దగ్గరుండి పనులను చూసుకుంటున్నారులి

## పాములపాడు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం





**మాడుగులపల్లి/నల్గొండ/మార్చి 24:(సామాజిక తెలంగాణ):-**
మాడుగులపల్లి మండలం పాములపాడు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అయొక్క గ్రామానికి చెందిన దొంతగాని అమరేందర్ గత కొన్ని రోజుల క్రిందట ప్రమాదవశాత్తూ తాటి చెట్టు మీద నుంచి జారిపడిన కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతు ఆసుపత్రిలో చికిత్స కొరకు వెళ్లి ఆపరేషన్ చేయించుకొని ఇటీవలే ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయి ఇంటికి రావడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు మరియు గ్రామ సర్పంచ్ కుసుకుంట్ల అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు సబ్బు హరికృష్ణ రెడ్డి మంగళవారం రోజున వారి ఇంటికి వెళ్లి వారిని పలకరించి వారి యొక్క ఆరోగ్య సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం 4వ వార్డు మెంబర్ గా పోటీచేసిన కుర్రి రేణుక భర్త కుర్రి గురువయ్య ను పరామర్శించి ఇరువురికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతు గ్రామంలో ఏ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఎటువంటి ఆపద వచ్చినా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అండగా ఉంటుంది అని తెలియచేయడం జరిగింది. అలాగే నిరుపేద అయిన దొంతగాని అమరేందర్ కి గత కొన్ని రోజుల క్రితం ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేసి బేస్మెంట్ బిల్లు కూడా అతని ఖాతాలో పడడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ మధు గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు మంద్ర యాదగిరి , ప్రధాన కార్యదర్శి, వార్డు మెంబర్లు, మాజీ సర్పంచులు, మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.

# బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్ట్

**ఆర్మూర్,మార్చి 24 (సామాజిక తెలంగాణ):**
విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీరుకు నిరసనగా బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నిజామాబాదు జిల్లా అధ్యక్షులు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు అసెంబ్లీ ముట్టడి పిలుపు శాంతియుతంగా నిరసన తెలపడానికి వెళ్తున్న బి ఆర్ ఎస్ నాయకులు మీర శ్రవణ్, షాహిద్ అలీ,అగ్గు క్రాంతి లను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి ఆర్మూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా మీర శ్రవణ్, షాహిద్ అలీ,అగ్గు క్రాంతి లు మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ పలు అంశాలను ప్రస్తావించారు. విద్యకు బడ్జెట్‌లో 18% కేటాయించాలని కమిషన్ సిఫారసు చేసినప్పటికీ, ప్రభుత్వం కేవలం 8%కే పరిమితం చేసింది.గత సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల్లో 80% కూడా విడుదల చేయలేదు. మొత్తం బకాయిలు రూ.8 వేల కోట్లు ఉండగాబడ్జెట్‌లో కేవలం రూ.4 వేల కోట్లే కేటాయించడం ద్వారా విద్యార్థులు,కళాశాల




యాజమాన్యాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోంది. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.10 వేల కోట్లకు పైగా ఉన్నప్పటికీ,వాటి ప్రస్తావన బడ్జెట్‌లో లేదు. పెరిగిన ధరలకు అనుగుణంగా కాలేజీ ఫీజులు పెంచుకునే అవకాశం యాజమాన్యాలకు ఇచ్చిన ప్రభుత్వం, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ పెంపుపై దృష్టి పెట్టలేదు. పాఠశాల విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్,పాలు,జావ అందించే పథకాన్ని చంద్రశేఖర్ రావ్ ప్రభుత్వం ప్రారంభించిందని, అది కాంగ్రెస్ పథకం కాదని పేర్కొన్నారు. ఈ బడ్జెట్‌లో విద్యానిధి పథకం లేకపోవడంతో పాటు రూ.5 లక్షల విద్యా రుణ హామీ కూడా ప్రస్తావించలేదు 18 సంవత్సరాలు నిండిన బాలికలకు స్కూటీ పథకం అమలు చేయలేదు. రెండు లక్షల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ అమలు చేస్తామని ప్రియాంక గాంధీ ఇచ్చిన హామీని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# జన గణనలో టెక్నికల్ అసిస్టెంట్లదే కీలక పాత్ర

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ**



**హనుమకొండ జిల్లా సామాజిక తెలంగాణ**
హనుమకొండ వరంగల్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ బాలికల కళాశాలలో జన గణన ఛార్జ్ క్లర్క్, టెక్నికల్ అసిస్టెంట్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్హనుమకొండ: జన గణన చేయడంలో టెక్నికల్ అసిస్టెంట్లదే కీలక పాత్ర అని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. మంగళవారం వరంగల్ ఎంజీఎం సర్కిల్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ బాలికల కళాశాలలో మే నెలలో చేపట్టనున్న జన గణన కార్యక్రమానికి సెన్సస్ చార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ మే నెల 11 నుండి జనగణన ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. జిల్లాలో జనగణన పూర్తి చేసేందుకు అదనంగా టెక్నికల్ అసిస్టెంట్లను పిలిచామని తెలిపారు. జన గణనకు సంబంధించిన అంశాల పట్ల మూడు రోజులపాటు అవగాహన కల్పించి తుది పరీక్ష నిర్వహించి ఎంపిక చేస్తామన్నారు. పరీక్ష ఆధారంగా ఎంపిక చేసిన వారిని మండలాలకు కేటాయిస్తామన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో జన గణనకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహనను పెంపొందించుకోవాలన్నారు. సిఎంఎస్ఎస్ పోర్టల్ లో జన గణనకు సంబంధించిన వివరాలను ఎలా నమోదు చేయాలి, తదితర అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. జన గణనకు సంబంధించిన అన్ని అంశాల పట్ల క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణలో అందించే మెటీరియల్ ను పరిశీలించాలన్నారు. జనగణన నవీకరణ( అప్డేషన్ ) జాగ్రత్తగా చేయాలన్నారు. ఈ సందర్భంగా జనగణన జాయింట్ డైరెక్టర్ సుబ్బరాజు, హనుమకొండ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, ఎస్ ఓ రాం దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# వల్భాపూర్‌లో ఆదిపత్య పోరు



**ప్రజలకు ఇబ్బందులు, అభివృద్ధి నిలిచిపోతోందా**




**వీణవంక, మార్చ్ 24 సామాజిక తెలంగాణ పత్రిక**
వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఆదిపత్య పోరు కారణంగా సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో రెండు వర్గాల మధ్య రోజురోజుకూ విభేదాలు పెరుగుతూ శాంతి భద్రతలకు భంగం కలిగించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా నిలిచిపోతున్నాయి.గ్రామంలో కొత్తగా ఇళ్లు నిర్మించుకునే వారు, కరెంట్ మీటర్లు పొందదలచిన వారు, అలాగే కొత్త నీటి కనెక్షన్లు తీసుకునే వారు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఒక వర్గం అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తే, మరో వర్గం అడ్డంకులు సృష్టించడం వల్ల పనులు పూర్తిగా ఆగిపోతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై బీజేపీ సీనియర్ నాయకులు ఎట్టెపు మహేష్ స్పందిస్తూ, గ్రామంలో జరుగుతున్న వర్గపోరు ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నదని అన్నారు. అభివృద్ధి పనులు రాజకీయ విభేదాల బలవంతంగా నిలిచిపోవడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు.ఇలా కొనసాగితే గ్రామ అభివృద్ధి పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించిన ఆయన, సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. గ్రామంలో శాంతి వాతావరణం నెలకొల్పి, అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గ్రామ ప్రజలు కూడా తక్షణమే ఈ సమస్య పరిష్కారం కావాలని, శాంతి భద్రతలు కాపాడాలని కోరుతున్నారు.

# శిష్టకరణం ఒరిస్సా స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ రఘుపాత్రుని భీమారావు తేనేటి విందులో పాల్గొన్న (AISKA) సభ్యులు

**మార్చి 24 అమీర్పేట్ (సామాజిక తెలంగాణ)**

శిష్టకరణం ఒరిస్సా స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ రఘుపాత్రుని భీమారావు సతీమణి రఘుపాత్రుని ఆశాలత ఇచ్చిన తేనేటి విందులో (ఇఘూళూ) సభ్యులు పాల్గొన్నారు ఆయనకు ముందుగా ఘన స్వాగతం పలికి అందరూ ఆయనను ఆప్యాయతగా పలకరించారు డాక్టర్ రఘుపాత్రుని భీమారావు ను ప్రశంసిస్తూ ఆయన అలుపెరుగని సంఘ సేవకు రాష్ట్ర మరియు దేశ విదేశీ యావత్ శిష్టకరణం సమాజానికి అబ్బురపరిచే నూతన ఆలోచనలను చిగురించే ప్రయత్నంకి అందరూ అబ్బురపడేలా ఉన్నాయని ఆయన యువతకు ఒక దిక్సూచి అని ప్రశంసించారు, ఈ సందర్భంగా రఘుపాత్రుని భీమారావు మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర



ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు ఈరోజుల్లో యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంచిగా చదువుకోవాలని పేదరికాన్ని నిర్మూలించే శక్తి ఒక్క చదువుకు మాత్రమే ఉందని ఈరోజు యువత అన్ని రంగాల్లో రాణిస్తుందని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో దశమంత్రి నరేష్ పట్నాయక్, శేఖర్ మంత్రి నరసింహ, మంత్రి నరసింహారావు, జె.వి. చంద్రబాబు, డొంకాడ చక్రపాణి, కరకవలస విజయ్ శేఖర్, ఏలూరి అరుణ్ కుమార్,డి సత్యానంద్, తమిర్సి ప్రతాప్ రాజ్ , ఎం బెనర్జీ, ఎం చటర్జీ , ఆర్ వంశీ, అమర్నాథ్, దశమంత్రి హేమంత్ పట్నాయక్ , బి ఆశిష్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ లోక్అదాలత్నుసద్వినియోగం చేసుకోండి

**రాజీ పడదగిన అన్ని కేసుల్లో కక్షిదారులు పరస్పర సమ్మతితో రాజీ కుదుర్చుకోవచ్చు**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,**

**సామాజిక తెలంగాణ ప్రతినిధి ప్రేమ్:-**

ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దుకునేందుకు లోక్ అదాలత్ ఒక మంచి అవకాశమని తెలిపారు. అనవసర వివాదాలకు దూరంగా ఉండి, జీవితాలను ఇబ్బందులకు గురి చేయకూడదని సూచించారు. జిల్లా వ్యాప్తంగా నమోదై, చాలా కాలంగా పెండింగ్లో ఉన్న మరియు రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న కేసులలో కక్షిదారులు పరస్పర అవగాహనతో రాజీ



పడేందుకు లోక్ అదాలత్ దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ నెల 28న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రాజీ పడదగిన కేసులు:క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ మరియు వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు తదితరాల్లో ఇరువర్గాల సమ్మతితో రాజీ కుదుర్చుకోవచ్చు.సైబర్ నేరాల విషయంలో, బాధితులు కోల్పోయిన డబ్బులను తిరిగి పొందేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రూ.25,000/- కంటే తక్కువ మొత్తాన్ని కోల్పోయిన సందర్భంలో లోక్ అదాలత్ లో ఫిర్యాదు చేసి, కోర్ట్ అనుమతితో ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండానే రీఫండ్ ప్రక్రియను పూర్తి చేసుకునే అవకాశం ఉందన్నారు.జాతీయ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి అధికారులు నుంచి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించాలని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా వేగవంతమైన మరియు సులభమైన పరిష్కారం లభిస్తుందని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

# ఎస్సీ ఎస్టీ వర్గాలను నిండా ముంచిన కాంగ్రెస్ పార్టీ

**(సామాజిక తెలంగాణ)నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మార్చ్. 25.**

ఎస్సీ, ఎస్టీ నిధుల్లో 70% భారీ కోత

గత ఏడాది 57,000 కోట్ల నుంచి ఈసారి కేటాయించింది కేవలం 19,000 కోట్లు మాత్రమే

SC/ST నిధుల్లో మొత్తం 37,000 కోట్ల కోత – – చరిత్రలోనే మొదటిసారి

సబ్ ప్లాన్ అమలు పూర్తిగా పక్కనపెట్టడం

ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ హామీలలో ఒక్కటీ అమలు కాలేదు

అంబేద్కర్ అభయహస్తం కింద 12 లక్షలు ఇస్తామని చెప్పి ఒక్కరికీ ఇవ్వలేదు. దళిత బంధు ఊసే లేదు

SC/ST ల భవిష్యత్తు ను అసెంబ్లీ సాక్షిగా పాతర వేసిన ప్రభుత్వం..

వేల్పూర్ లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడిన SC / ST నాయకులు పసుల ముత్తేన్న, నీరడి భాగ్య, మైలారం సుధాకర్, శర్మ నాయక్, తిరుపతి నాయక్, రాజన్న, గంధం మహిపాల్, మాలవత్ ప్రకాష్, గడలా ప్రసాద్, తుక్కజీ నాయక్, పర్స నవీన్

**ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...**

కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి తెలంగాణ సబ్బండ వర్గాలను మోసం చేసింది.

ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు తీవ్రమైన ద్రోహం చేసింది.

మూడు బడ్జెట్లలో వేల కోట్ల రూపాయలు పెట్టినామని చెప్పి అత్యంత స్వల్పంగా ఖర్చు చేసింది. సబ్ ప్లాన్ అమలును పక్కన పెట్టింది.

అన్నింటికంటే దారుణంగా ఈ సంవత్సరం బడ్జెట్లో దేశంలో ఎక్కడా లేని విధంగా 70% నిధులను ఎస్సీ, ఎస్టీలకు కేటాయించే నిధుల్లోనూ కోత పెట్టింది.



70% నిధుల కోత అంటే ఎస్సీ, ఎస్టీ జీవితాల పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దాడి అని చెప్పవచ్చు.

ప్రతి ఏటా ప్రతి వర్గానికి నిధులను పెంచిన ప్రభుత్వాలని చూసాము కానీ, మొదటిసారి 37 వేల కోట్ల రూపాయల భారీ నిధులను కోత విధించిన దుర్మార్గపు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఉన్నది.

గత ఏడాది సుమారు 57 వేల కోట్ల రూపాయలు కేటాయించినామని చెప్పుకున్న ప్రభుత్వం, ఈసారి గంప గుత్తగా కేవలం 19 వేల కోట్లు మాత్రమే కేటాయించి 37 వేల కోట్ల రూపాయలను కోత పెట్టింది.

ఇది సామాజిక న్యాయం ఏమాత్రం కాదు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు వారి అభివృద్ధిని, భవిష్యత్తును సమాధి చేయడమే.

ఇక నిధుల కోత మాత్రమే కాదు, ఎన్నికల ముందు ఇచ్చిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలులోనూ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు.

మల్లికార్జున ఖర్గే వచ్చి మరి ఇచ్చిన ఈ చేవెళ్ల డిక్లరేషన్ ద్వారా పూర్తిగా ఎస్సీ, ఎస్టీలను మూడు సంవత్సరాలలో అడుగడుగునా మోసం చేస్తూనే ఉన్నది.

అంబేద్కర్ అభయ హస్తం కింద కేసీఆర్ ఇస్తున్న 10 లక్షలు కాదు, 12 లక్షలు ఇస్తామని చెప్పి ఇప్పటిదాకా ఒక్క వ్యక్తికి కూడా ఈ పథకాన్ని అమలు చేయలేదు.

దళిత బంధు పథకంలో ఉన్న 10 లక్షలను పక్కన పెట్టింది, 12 లక్షల రూపాయల ఊసే ఎత్తడం లేదు.

ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీలకు 18%, ఎస్టీలకు 12% రిజర్వేషన్లు అని చెప్పి కనీసం దాని గురించి ఒక్క మాట కూడా ఇప్పటిదాకా మాట్లాడలేదు.

కార్పొరేషన్లకు 750 కోట్ల రూపాయలు ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు.

రాష్ట్రంలో ఇల్లు లేని ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి 6 లక్షల రూపాయలు ఇచ్చి ఇందిరమ్మ పక్కా ఇళ్ళ నిర్మాణం చేస్తామన్నారు, ఇప్పటికీ అలాంటి కార్యక్రమాన్ని ప్రారంభించలేదు.

ఇక అసైన్డ్ భూములు తిరిగి లబ్ధిదారులకు ఇస్తాము, ప్రభుత్వం సేకరించే భూములకు పట్టా భూములతో సమానంగా పరిహారం చెల్లిస్తామని చెప్పి లగచర్ల నుంచి మొదలుకొని ఖమ్మంలోని వెలుగుమట్ల దాకా ప్రతి చోట ఎస్సీ, ఎస్టీల భూములను అక్రమంగా, అన్యాయంగా గుంజుకుంది ఈ కాంగ్రెస్ సర్కార్.

పోడు పట్టాల పంపిణీ చేస్తామని చెప్పి ఇప్పటిదాకా దాని గురించి పట్టించుకోవడం లేదు

# యువకులు క్రీడలపట్ల ఆసక్తిని కనబర్చాలి

**కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్**



**సామాజిక తెలంగాణఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ప్రేమ్ :-**

ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని తంప్లూర్ గ్రామంలో ఉగాది ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత జాతర సందర్భంగా కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి యువ నాయకులు సర్వాణి లక్ష్మణ్ హాజరై క్రీడలను ప్రారంభించారు. లక్ష్మణ్ గారు మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించాలని ప్రతిభావంతులైన క్రీడాకారులకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం నిర్వహించిన గ్రామ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ లో ఫైనల్ లో చరణ్ యాదవ్ వర్సెస్ ఆకుల హర్షవర్ధన్ ఇరు జట్ల మధ్య హోరాహోరి జరిగిన పోరులో చరణ్ యాదవ్ జట్టు విజేతగా నిలిచింది. విజేతగా నిలిచిన జట్టుకు సర్వాణి లక్ష్మణ్ గారు ట్రోఫీ మరియు నగదు బహుమతి 5000/- రూపాయలు అందజేయడం జరిగింది. రన్నర్, అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు మరియు ఆకుల హర్షవర్ధన్ జట్టుకు గాజరబోయిన శ్రీనివాస్,గాజరబోయిన నారాయణ యాదవ్ గార్లు ట్రోఫీని మరియు నగదు 3000/- రూపాయలు అందజేయడం జరిగింది. టోర్నమెంట్ సహకరించిన గ్రామ పెద్దలందరికీ క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు.

# రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జూ గారిని కమిషనరేట్ ఆఫీలో మర్యాద పూర్వకంగా కలిసిన

**9వ డివిజన్ కార్పొరేటర్ తాళ్లపెల్లి యుగంధర్**



**మార్చిసామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**

ఈరోజుకమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా.ని తొమ్మిదవ డివిజన్ కార్పొరేటర్ తాళ్లపెల్లి యుగంధర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూల బొకే తో ఘనంగా సత్కరించినారువారు కూడా అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# యువకులు క్రీడలపట్ల ఆసక్తిని కనబర్చాలి

**కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్**



**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి**

మెదక్ జిల్లా టేక్మాల్ మండల్ తంప్లూర్ గ్రామంలో ఉగాది ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత జాతర సందర్భంగా కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి యువ నాయకులు సర్వాణి లక్ష్మణ్ హాజరై క్రీడలను ప్రారంభించారు. లక్ష్మణ్ గారు మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించాలని ప్రతిభావంతులైన క్రీడాకారులకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం నిర్వహించిన గ్రామ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ లో ఫైనల్ లో చరణ్ యాదవ్ వర్సెస్ ఆకుల హర్షవర్ధన్ ఇరు జట్ల మధ్య హోరాహోరి జరిగిన పోరులో చరణ్ యాదవ్ జట్టు విజేతగా నిలిచింది. విజేతగా నిలిచిన జట్టుకు సర్వాణి లక్ష్మణ్ గారు ట్రోఫీ మరియు నగదు బహుమతి 5000/- రూపాయలు అందజేయడం జరిగింది. రన్నర్, అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు మరియు ఆకుల హర్షవర్ధన్ జట్టుకు గాజరబోయిన శ్రీనివాస్,గాజరబోయిన నారాయణ యాదవ్ గార్లు ట్రోఫీని మరియు నగదు 3000/- రూపాయలు అందజేయడం జరిగింది. టోర్నమెంట్ సహకరించిన గ్రామ పెద్దలందరికీ క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు.

# రేపటితో ముగియనున్న రైతు భరోసా దరఖాస్తుల గడువు

**ఏఈ వో లోకరాజు**



**సామాజిక తెలంగాణ పత్రిక మార్చి 24**
అయిజ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా యాసంగి-2025 సంవత్సరానికి సంబంధించినటువంటి గడువు తేదీ రేపటితో అనగా 25-03-2026 తో ముగియనున్నది కాబట్టి రైతు సోదరులు తప్పకుండా ఈ యొక్క అవకాశాన్ని కొత్త పాసుబుక్కు వచ్చిన రైతులు సద్వినియోగం చేసుకోగలరని ఏఈఓ లోకరాజు మీడియా ద్వారా తెలియపరచారు. రైతు భరోసా కీ కావలసిన పత్రాలు పట్టాదారు పొలం పాస్ పుస్తకం, బ్యాంకు పాస్ పుస్తకం , ఆధార్ కార్డు తో నమోదు చేసుకోగలరని తెలియపరిచారు.

# దోమ మండల కేంద్రంలో ఆకస్మిక తనిఖీ చేసిన

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ**
**ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమస్యలను వివరించిన**
**సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి**






**సామాజిక తెలంగాణ దోమ మండలం మార్చి24**
మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. హాస్పిటల్ లో పలు రికార్డులు పరిశీలించి ఆసుపత్రి సిబ్బందికి పలు సూచనలు తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది పని తీరు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దోమ గ్రామ సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి పాల్గొని మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు గ్రామంలో ఉన్న పలు సమస్యల గురించి కలెక్టర్ కి వివరించారు. అనంతరం కలెక్టర్ నీ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉద్యోగులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో రైతు మృతి

**- టేక్మాల్ మండల పరిధిలో ఘటన**
**వ్యవసాయ క్షేత్రంలోని బోరు స్టార్టర్ ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ఓ రైతు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన ఘటన టేక్మాల్ మండలంలోని సాబాతండాలో చోటుచేసుకుంది**



**సామాజిక తెలంగాణ ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ప్రేమ్:-**
మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మల్ మండల పరిధిలో వ్యవసాయ క్షేత్రంలోని బోరు స్టార్టర్ ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ఓ రైతు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన ఘటన టేక్మాల్ మండలంలోని సాబాతండాలో చోటుచేసుకుంది. 55 ఎస్సై అరవింద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన రామావత్ మోత్య మంగళవారం తన వ్యవసాయ క్షేత్రంలోని బోరు వద్ద పంటకు నీరు కోసం మోటర్ ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై అరవింద్ కుమార్ తెలిపారు.

# జనగణన విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



**సామాజిక తెలంగాణ ప్రతినిధి ప్రేమ్:-**
జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు. మంగళవారంవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా జనగణన అధికరులు ఉపగణాంక అధికారులతో అదనపు జనగణన అధికారి లతో కలిసి మండల ప్రణాళిక గణాంక అధికారులు, సాంకేతిక సహాయకులకు జనగణన ప్రక్రియ, యాప్ నిర్వహణపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ..ప్రభుత్వం అమలు చేయబోయే ప్రణాళికలలో భాగంగా సమర్థవంతంగా అమలు చేసేందుకు జనాభా లెక్కల ప్రాతిపదిక ఉపయోగపడుతుందని తెలిపారు. జనగణన విధులను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి యాప్ ద్వారా జనగణన చేయాలని తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హులకు చేరవేయడానికి ఖచ్చితమైన గణాంకాలు అవసరమని, ఈ తరుణంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని, దేశంలోనే తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ పద్ధతి ద్వారా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు జనగణనలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, కుటుంబాల వివరాలు పూర్తిగా నమోదు చేయబడతాయని, ఏప్రిల్ మొదటి వారం నుండి సన్నాహక పనులు జరుగుతాయని తెలిపారు. యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. మండల ప్రణాళిక గణాంక అధికారులు చార్జ్ క్లర్క్ / అసిస్టెంట్ ఛార్జ్ క్లర్క్ లుగా, కంప్యూటర్ ఆపరేటర్లు సాంకేతిక సహాయకులుగా తమకు నిర్దేశించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. శిక్షకులు నేర్పించే అంశాలను ఏకాగ్రతతో నేర్చుకోవాలని, శిక్షణలో పొందిన అవగాహనతో క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన కోదండ రాముడి బ్రహ్మోత్సవాలు

**భద్రాద్రి రాముడే ఈ కోదండ రాముడు**
**దక్షిణ భారత దేశంలోనే కానరాని మూల విరాట్ విగ్రహాలు**
**సాక్షాత్ రామాయణం తలపించే చిత్రాలు**
**అందమైన పుష్కరిణి కళ**
**కాత్రు లతో స్వర్ణ శాల**
**ఆనందింపజేసే ఆలయ చరిత్ర**
**ఘనంగా ప్రారంభమైన శతాబ్ది స్వర్ణోత్సవాల కార్యక్రమాలు**



**గోపాలపేట సామాజిక తెలంగాణ మార్చి (24):**
శ్రీ భద్రాద్రి రాముడిని తలపించే విధంగా దివ్యకాంతు లతో నెలకొన్న ఈ గోపాలపేట కోదండ రా ముడు భక్తులకు కొంగు బంగారంలా తలపి స్తున్నాడు. ఈ ఎంతో మహోన్నతమైన ఈ కోదండరామస్వామి ఆలయం వనపర్తి జిల్లా గోపాలపేట మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కనే దర్శనమిస్తుంది. పూర్వం ఈ ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగేవి నాడు ఉమ్మడి జిల్లా అయినా మహబూబ్ నగర్ పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామాల ప్రజలంతా తం డోపతండాలుగా తరలివచ్చి నిలువెత్తు వెలి సిన ఈ కోదండ రామస్వామి కళ్యాణం బ్ర హ్మోత్సవాలను తనివితీరా దర్శించుకునే వారు. భక్తుల ఆనందోత్సవాలు ఆలయం పరిసర ప్రాంతాలు ఎంతో ఆ హ్లాదకరంగా, అందమైన పుష్కరిని ఆలయం లోపల స్వర్ణశాల అందమైన చిత్రాలు ఏడు అంతస్తుల గాలిగోపురం గాలిగోపురంపై రా మాయణం ఉట్టిపడేలా శిల్పాలు జిల్లాలో ఎ టు కనిపించని వ్రతం వీటన్నిటిని భక్తులు తనివితీరా తిలకిస్తూ ఉంటారు. ఆనందోత్స వాలు పంచుకుంటారు.

**ఆలయ చరిత్ర....**
పూర్వం సుమారుగా 200 ఏళ్ళ కాలం నాటి చరిత్ర గోపాల్ పేట్ సంస్థానాన్ని రాజులు పాలించేవారు. గోపాల్ రావు రాజు పాలించే క్రమంలో ఈ గ్రామాన్ని తన పేరు వచ్చేలా గోపాలపేటగా మార్చారు. ఆ క్రమంలోనే ఇక్కడ ఆంజనేయ స్వామి గుడి మాత్రమే నిర్మించి అక్కడున్న కాలనీని హనుమానగ డ్డగా మార్చారు. ఇక్కడ వజ్రాలు రాసులుగా పో సుకొని అమ్ముతుండేవారని పెద్దలు చెప్పుకుంటారు. కొన్ని ఏళ్ల తర్వాత ఆ రాజు తదనంతరం రాణి రంగనాయకమ్మ సంస్థానాన్ని పాలించేది. ఒకరోజు రాణీ రంగనా యకమ్మకు స్వప్నంలో ఆంజనేయ స్వామి తనతో మాట్లాడినట్లు అనుకుంటుం టారు. తన స్వప్నంలో స్వామివారి వచ్చి నా పక్కనే నా స్వామి అయినా రాములవారి ఆలయం నిర్మించాలని రంగనాయకమ్మకు ఆదేశించినట్లు రాణి రంగనాయకమ్మ ప్రజ లకు వెల్లడించినట్లు ప్రజలు చెప్పుకుంటారు.

**రాముల వారి ఆలయ నిర్మాణం కోసం ఆదేశాలు**
రాణి రంగనాయకమ్మ శ్రీరాముడి ఆల య నిర్మాణం కోసం వెంటనే పనులు చేప ట్టాలని



మంత్రులకు ఆదేశాలు ఇచ్చారు. అప్పట్లో ఆలయ నిర్మాణం కోసం మంచి నైపుణ్యం గల కళాకారులను దేశ నలుమూ లల వెతికినట్లు చెప్పుకుంటారు. మంచి నైపు ణ్యం గల కళాకారులను రప్పించి సీతారా ముడి గర్భగుడిని నిర్మించారు. అంతేకాకుం డా రాముల వారి గర్భగుడి ఎదురుగా అం దమైన గాలిగోపురం నిర్మించాలని రాణి రంగనాయకమ్మ ఆదేశాలు పలికారు. వెంట నే ఏడంతస్తుల గాలిగోపురం నిర్మాణం చేప ట్టి రామాయణం తలపించే విధంగా కళాకా రులు శిల్పాలను చెక్కారు. గాలిగోపురం జిల్లా నలుమూలల ఎక్కడలేని విధంగా ఉండేలా రథా న్ని తయారు చేయించారు అంతేకా కుండా అందమైన పుష్కరిని ఆలయంలోపల కళాకృతులతో స్వర్ణ శాల వంటివి ఏర్పాటు చేశా రు. శ్రీ సీతారామ లక్ష్మణ హనుమా విగ్రహాలను గర్భగుడిలో ప్రతిష్టించేందుకు దక్షిణ భారతదేశంలో ఎక్కడ లేని విధంగా ఉండే శ్రీ సీతా రాముడు లక్ష్మణుడు మూల విగ్రహాలను తెప్పించి అహోబిలం నుంచి ఋషు లను ఈ ఆలయానికి రప్పించి ఈ విగ్రహాలకు గర్భగుడిలో ప్రాణ ప్రతిష్ట చేశారు. ఆనాటి నుండి ఈ ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఎంతో అంగరంగ వైభవంగా సంస్థా నా దిశలైన రాణి రంగనాయకమ్మ జరిపించేవారు. రాణి రంగ నాయకమ్మ తదనంత రం ఈ ఆలయం పాలన పాలనకు నోచుకోకుండా పోయింది.

వెలుగులోకి రామాలయం రాణి రంగనాయకమ్మ కాలం ముగిశాక కొంతమంది గ్రామ పెద్దలు చొరవ తీసుకొని ఈ ఆలయం ఎంతో పవిత్రమైనదని శిథిలా వస్థకు చేరకూడదని గ్రామ పెద్దలు ఓ వేద పండితుని ఏర్పాటు చేసి ప్రతిరోజు ధూప దీప నైవేద్యం చేయాలని చెప్తూ శిథిలావస్థకు చేరకుండా చూశారు.

**శతాబ్ది స్వర్ణోత్సవాలు**
శ్రీశ్రీశ్రీ కోదండరామ స్వామి ఆల యంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించడం నేటికి 100 ఏళ్ళు పూర్తి చేసుకున్న సంద ర్భంగా శ్రీ సీతారామ స్వామి కళ్యాణం సందర్భంగా కోదండ రామస్వామి అల యంలో శతాబ్ది స్వర్ణోత్సవాలు నిర్వహిస్తున్న ట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. శతాబ్ది స్వర్ణోత్సవాల కార్యక్ర మాల వివరాలు
శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో నేడు మంగళవారం ఉదయం. తొమ్మిది గంటలకు ఉత్సవ ఆరంభ విశ్వక్సేన ఆరాధన అంకురార్పణ జరిగింది . 25న బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు ఆలయ ప్రవేశం అగ్ని ప్రతిష్ట మహాయాగం గరుడ ప్రసాదం స్వామివారికి మంగళ స్నానాలు ఉదయం 11 గంటలకు జరుగును అదేవిధంగా 25న బుధవారం సహస్ర కళా శాభిషేకంతో భక్తులంతా గ్రామం నుండి వరుస క్రమంలో భక్తులంతా ఊరేగింపుగా భాజా భజంత్రీలతో ఆలయానికి చేరుకుం టారు తమ ఇంటి నుంచి తీసుకొచ్చిన నీళ్లతో స్వామివారికి పెద్ద ఎత్తున అభిషేకాలు చేస్తారు. 26న గురువారం ఉదయం 9 గంటల నుండి నిత్య ఆరాధన సుదర్శన మహా యజ్ఞం నిత్య పూర్ణాహుతి సాయంత్రం హోమం కుంభాభిషేకం వంటి కార్యక్రమాలు జరుగును.

**శ్రీ సీతారామ కళ్యాణం ...**
27న శుక్రవారం ఉదయం 9 గంటల నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు 10 గంటల 30 నిమిషాలకు శ్రీ సీతారామచం ద్రస్వామి కళ్యాణోత్సవం ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలి పారు. ఈ సీతారాముల కళ్యాణం ముత్యాల తలంబ్రాలతో కన్నుల పండుగ జరుగును 28న స్వామివారికి పట్టాభిషేక కార్యక్రమం ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. రాముల వారి పట్టాభిషేకంలో పాల్గొనే ప్రతి భక్తుడికి సీతారాముల వారి డాలర్ కాయిన్ పొందుతారని నిర్వాహకులు తెలి పారు. ప్రతి ఒక్కరు కూడా స్వామివారి ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేయా లని ఆలయ నిర్వాహకులు కోరారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

### ఇందిరమ్మ ఇండ్లతో పేదల జీవితాల్లో చిరునవ్వులు:
### కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన మెదక్ ఎమ్మెల్యే..



**పాపన్నపేట, సామాజిక తెలంగాణ, మార్చి :24**
పేదల సంక్షేమం అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం నిశ్శబ్దతతో కృషి చేస్తోందని, ప్రజలకి ఇచ్చిన హామీలు ఆరు గ్యారంటీల అమల్లో చిత్తశుద్ధితో ముందుకు వెళ్తున్నామని ఇందిరమ్మ ఇండ్లతో పేదల జీవితాల్లో చిరునవ్వులు చిన్నాయని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. మంగళవారం పాపన్నపేట మండలంలో పర్యటించిన ఆయన ఎల్లాపూర్ గ్రామంలో ఐ జి ఎల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. పొడిచాన్ పల్లి, గ్రామంలో పర్యటించి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై వివిధ గ్రామాలకు చెందిన 47 మంది లబ్ధిదారు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, మరియు సిఎంఆర్ఎఫ్, చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నీరుపేదల సొంతింటి కల సహకారం అవుతుందన్నారు. గ్రామాలలో పూరి గుడిసెలు లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం కోసం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదల జీవితాల్లో చిరునవ్వులు పూయాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని పేద ఇంటి ఆడపడుచు పెళ్లి తల్లిదండ్రులకు భారంగా మారకుండా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పథకాల ద్వారా ఆడపడుచులకు అండగా ఉంటూ ఆర్థిక సాయం అందిస్తూనమన్నారు. ఈ కార్యక్రమంలో, తాసిల్దార్ సతీష్ కుమార్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు గోవింద నాయక్, సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి,గ్రామ సర్పంచ్ పావని నరేందర్ గౌడ్, శెట్టి శ్రీకాంత్, గౌస్ పాష, మరియు మండల నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

# బొందెగుట్టపై కూర్చున్న చిరుత

### స్థానికుల సమాచారంతో గుర్తించిన ఫారెస్టు అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం. నేడు బోను ఏర్పాటుకు సన్నాహాలు ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక







**గండీడ్ మార్చ్ 24 (సామాజిక తెలంగాణ)**
మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలో మరోమారు చిరుతలు కల కలం రేగింది. గతంలో ఒక చిరుత మాత్రమే పలు మార్లు దర్శనం ఇవ్వగా.. ఇప్పుడు ఏకంగా మూడు చిరుతలు కంటపడడంతో ప్రజలు బిక్కుబిక్కుమం టున్నారు. ఏవైపు నుంచి చిరుతలు దాడి చేస్తా యోనని తెలియక ప్రాణాలు అరచేత పట్టుకుని పొలాలకు వెళ్లడానికి జంకుతున్నారు. సోమవారం చిరుతలు ఉన్నట్లు స్పష్టంగా ఫారెస్టు అధికారుల ధ్రువీకరించడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మరింత భయాందోళన చెందుతున్నారు. వివరాలి లా గండీడ్ మండలంలోని మన్సూర్ పల్లి సమీపం లో రెడ్డిపల్లి రెడ్డిచెరువుకు చేరువలో బొందెగట్టు వద్ద మూడు చిరుతలు సంచరిస్తున్నాయి. వారం రోజులు తరచుగా చిరుతలు కనిపిస్తున్నాయి. ఈవిషయాన్ని మన్సూర్పల్లికి చెందిన రైతు ఏదులు బాలయ్య గమనించి సోమవారం ఉదయం ఫారెస్టు అధికారులకు సమాచారం ఇచ్చారు. వారంరోజు లుగా చిరుతలు తిరగాడుతున్నాయని ఉదయం బయటికి వచ్చి గుట్టకిందికి వెళ్తాయని చెప్పాడు.నడుచుకుంటు వెళ్తున్న మరో చిరుత అయితే తాము వాటిని చూస్తేగాని ధ్రువీకరించ లేమని.. అవి బయటకు వచ్చినప్పుడు సమాచారం ఇవ్వాలని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రాఘవేందర్ రైతు బాలయ్యకు సూచించాడు. దీంతో సోమవారం సాయంత్రం అవి గుట్లమీద గుండుపై బయట కూర్చోవడంతో వెంటనే డిప్యూటీ రేంజ్ ఆఫీసరు సమాచారం ఇచ్చాడు. వెంటనే డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రాఘవేందర్, బీట్ ఆఫీసర్ ఉదయే శ్వర్ మన్సూర్పల్లి బొందెగట్టుకు చేరుకొని ఏదుల బాలయ్య పొలం వద్ద నిలబడి గుట్టపై తిరుగాడు తున్న చిరుతలను గుర్తించారు. మూడు పెద్ద తిరు తలు ఉన్నట్లు ఫారెస్టు అధికారులు తెలిపారు. వెం టనే ఈ విషయాన్ని రేంజర్ అబ్దులై కి తెలుపడం తోపాటు జిల్లా ఫారెస్టు అధికారులకు సమాచారం ఇచ్చారు. కనిపించిన చిరుతలు పెద్దవేనని వారు పేర్కొన్నారు. 2011లో ఇక్కడే చిక్కిన చిరుత 2011 మే11న మనూర్పల్లి ఏదుల బాలయ్య పొలం సమీపంలో చిరుత బోనుకు చిక్కింది. ఇదే రైతు అప్పట్లో చిరుత సంచారాన్ని గుర్తించి అప్పటి రేంజ్ ఆఫీసర్ లక్ష్మణ్కు సమాచారం ఇచ్చాడు. దీంతో ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడి బోను ఏర్పాటు చేస్తే వారంలోపే చిరుత బోనుకు చిక్కిం ది. దానిని తీసుకెళ్లి శ్రీశైలం రిజర్వ్ ఫారెస్టులో అప్పట్లో వదిలిపెట్టారు. తిరిగి చిరుతలు అదేప్రాం తంలో తిరుగాడుతుండడంతో అదే రైతు ఫారెస్టు అధికారులకు సమాచారం ఇవ్వడంతో అధికారులు రంగంలోకి దిగారు. ఏదీఏమైనా ఫారెస్టు అధికారులు వీలైనంత త్వరగా చిరుతలు పట్టుకుని తరలించాలని ఆయా గ్రామాల ప్రజలు రైతులు కోరుతున్నారు బోను ఏర్పాటు చేస్తాం మన్సూర్ పల్లి బొందె గుట్ట వద్ద చిరుతలు ఉన్న విషయాన్ని ఉన్న తాధికారులకు చేరవే శాం. చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డె 'న్తో అనుమతి తీసు కొని వీలైనంత వరకు మంగళవారం బోను ఏర్పాటు చేస్తాం. చిరుతలు మనుషులపై దాడులు చేయవని ఎవరూ భయాందోళన చెం దాల్సిన అవసరం లేదు. కాకపోతే పశువులను పొలాల వద్ద కట్టేయకుండా జాగ్రత్తలు తీసుకో వాలి. ఎందుకైనా మంచిది ప్రజలు, రైతులుఅప్రమత్తంగా ఉండాలి.
రాఘవేందర్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, మహమ్మదాబాద్

వారం రోజులుగా గమనిస్తున్నాలి చిరుతలు కనిపిస్తున్న బొందెగట్టు పొలాన్ని ఆనుకొని ఉంది. వారం రోజులుగా ఉదయం వేళల్లో మూడు చిరుతలు కనిపిం చాయి. పలుమార్లు రాత్రివేళల్లో కూడా కనిపిం చేవి. దూరం నుంచి గమనించి టార్చిలైట్ వేస్తే వెళ్లిపోయేవి. సోమవారం కనిపించడంతో ఫారెస్టు అధికారులకు సమాచారం ఇచ్చా. సాయంత్రం వచ్చి చిరుతలు ఉన్నట్లు గుర్తిం చారు. గతంలో కూడా నా పొలం వద్దే బోనుకు చిక్కింది. మళ్లీ ఇప్పుడు మూడు చిరుతలు కని పించడంతో భయంగా ఉంది. ఏదుల బాలయ్య రైతు మన్సూర్ పల్లి

# కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 15వ వర్ధంతిని జయప్రదం చేయండి

### సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు




**సూర్యాపేట : మార్చి 24, (సామాజిక తెలంగాణ)**
స్వతంత్ర సమరయోధులు తెలంగాణ సాయుధ పోరాటయోధులు మాజీ ఎంపీ కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం గారి15వ వర్ధంతిని జయప్రదం చేయాలని పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవనంలో రేగటి లింగయ్య అధ్యక్షతన జరిగిన పట్టణ కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నిజాం రజాకార్ల పాలనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చూరికైనా పాత్ర పోషించారు అని అన్నారు. ఈ పోరాట సమయంలోనే ఆయనను అరెస్టు చేసి 5 సంవత్సరాలు పైగా జైల్లో ఉంచారు నల్లగొండ, చెంచల్ గూడ, ఔరంగాబాద్ వంటి జైల్లో ఆయన శిక్ష అనుభవించారని అన్నారు. ఆయన జైల్లో ఉన్నప్పుడే ఖైదీల హక్కుల కోసం సమ్మెలు నిర్వహించి వాటికి నాయకత్వం వహించారు అని అన్నారు. ధర్మ బిక్షం గారు శాసనసభ్యునిగా వరుసగా 1952,1957,1962 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీగా ఎన్నికయ్యారు. పార్లమెంటు సభ్యునిగా రెండు పర్యాయాలు నల్లగొండ నుండి ఎన్నికై చరిత్ర సృష్టించారని కొనియాడారు. ఆయన జీవితం అంతా అణగారిన వర్గాల కోసం కార్మికుల సంక్షేమం కోసం అంకితం చేశారని తెలిపారు ధర్మ బిక్షం గారు 2011లో మార్చి 26న చనిపోయి నేటికీ 15 సంవత్సరాలు అవుతుందని ఆయన వర్ధంతిని సూర్యాపేటల జిల్లా కేంద్రంలో ధర్మ బిక్షం చౌక్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆయన విగ్రహం దగ్గర ఉదయం 10 గంటలకు ఘనంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, పెంద్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## అధికార మదంతో సామాన్యుడి భూమిపై సర్పంచ్ దౌర్జన్యం



**నకిరేకల్ మార్చి 24 సామాజిక తెలంగాణ దినపత్రిక నకరికల్లు నియోజకవర్గం**
కేతపల్లి మండలం పరిధిలో సామాన్య ప్రజలకు రక్షణగా ఉండాల్సిన గ్రామ ప్రథమ పౌరుడే (సర్పంచ్), అండగా ఉండాల్సిన వారే అరాచకానికి తెరలేపారు. పట్టా భూమిలోకి అక్రమంగా చొరబడి, జేసీబీతో హద్దు రాళ్లను ధ్వంసం చేసిన ఘటన కేతపల్లి గ్రామంలో సంచలనం రేపుతోంది.అసలేం జరిగింది కేతపల్లి గ్రామానికి చెందిన కొప్పుల ప్రదీప్ రెడ్డి (తండ్రి: లేట్ జలంధర్ రెడ్డి) కి చెందిన సర్వే నంబర్ 548 మరియు ఇంటి నంబర్ 2-98 గల పట్టా భూమిపై ఈరోజు సాయంత్రం 6:30 గంటల సమయంలో కొందరు వ్యక్తులు దౌర్జన్యానికి దిగారు. దౌర్జన్యానికి పాల్పడ్డ వారు: బీరం జాన్ రెడ్డి (సర్పంచ్, కేతపల్లి) అక్కనపల్లి సోమయ్య దూబని వెంకన్న (జేసీబీ యజమాని) బాధితుడు ఇంట్లో లేని సమయం చూసి, దూబని వెంకన్నకు చెందిన జేసీబీతో ప్రదీప్ రెడ్డి భూమిలోకి అక్రమంగా చొరబడ్డారు. అక్కడ ఉన్న హద్దు రాళ్లను (గెట్టు రాళ్లను) అత్యంత దౌర్జన్యంగా పీకివేసి, భూమిని ఆక్రమించుకునే ప్రయత్నం చేశారు. ఒక సామాన్య రైతు భూమిలోకి ఇలా అధికారాన్ని అడ్డం పెట్టుకుని రావడంపై గ్రామస్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.న్యాయం కోసం బాధితుడి పోరాటం:తన భూమికి రక్షణ కల్పించాలని, తన స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి ఆస్తి నష్టం కలిగించిన సర్పంచ్ మరియు అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు కొప్పుల ప్రదీప్ రెడ్డి పోలీసులను ఆశ్రయించారు.'మేము లేని సమయం చూసి జేసీబీతో వచ్చి హద్దులు చెరిపివేయడం ఏంటి సర్పంచ్ హోదాలో ఉండి ఇలాంటి అరాచకాలు చేయడం భావ్యమా మాకు ప్రాణ హాని కూడా ఉంది. ఉన్నతాధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలి."
కొప్పుల ప్రదీప్ రెడ్డి

## ఉదారతను చాటుకున్న ఇందారం వార్డు

### సభ్యులు బేద లాస్య - ప్రసాద్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 24, (సామాజిక తెలంగాణ),:**
జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలో వెలసిన శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ఇందారం వార్డు సభ్యులు బేద లాస్య - ప్రసాద్ తమ ఉదారతను చాటుకున్నారు. మంగళవారం ఆలయ కమిటీని కలిసి, కల్యాణోత్సవ ఏర్పాట్ల నిమిత్తం రూ. 5,016/- నగదును విరాళంగా అందజేశారు. అలాగే స్వామివారి కల్యాణం అనంతరం భక్తులకు నిర్వహించే అన్నదాన కార్యక్రమం కోసం 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగడం వల్ల అందరికీ శుభం చేకూరుతుందని, తమ వంతుగా ఈ చిన్న సాయం చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.దాతలైన బేద లాస్య - ప్రసాద్ లను టేకుమట్ల ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బల్ల రమేష్ మాజీ సర్పంచ్ గొనె. నర్సయ్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ని

### మర్యాదపూర్వకంగా కలిసిన ఎడి,ఏఈ..



**సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట ప్రతినిధి 23 మార్చ్**
జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్(దిలీప్)మర్యాదపూర్వకంగా కలిసిన ౧+చీూణజూ ఏడి రాజేందర్ ఏఈ శంకరయ్య గారు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కమిషనర్ యండి ఆయాజ్ గారు వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్. ూూవీ,జీూవీ,రవి, శ్రీనివాస్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు...

సామాజిక తెలంగాణ

బుధవారం 25-3-2026

## ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు ఉద్యమం కొనసాగిస్తాం -సిపిఐ నేతల హెచ్చరిక

**ఇందిరా పార్క్ వద్ద భారీ నిరసన్న పేదలకు ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్**





హైదరాబాద్, మార్చి 24(సామాజిక తెలంగాణ ) హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇళ్ల స్థలాల ఉద్యమం భారీగా జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర నాయకులు ఆనగంటి పర్వతాలు, రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి తదితరులతో పాటు వేలాదిమంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు తెలంగాణ ప్రభుత్వం పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు లేని పేదలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. పేదల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు. ఇళ్ల స్థలాల కేటాయింపులో ఆలస్యం అసహనానికి గురి చేస్తోందని పేర్కొన్నారు. ఇళ్ల స్థలాలు కేటాయించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

## నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు ఘన సన్మానం

**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్యేకు గౌడ మహాసభలో సత్కారం**




షాద్ నగర్, మార్చి 24(సామాజిక తెలంగాణ) శంషాబాద్ సర్కిల్ పరిధిలోని తొండుపల్లి గ్రామంలోని ఎంఎస్ గార్డెన్‌లో నిర్వహించిన గౌడ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు గౌడ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఆర్.బి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్ గౌడ్ ఎమ్మెల్యేకు శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి ఘనంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు ఎమ్మెల్యేను బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పిలిస్తే పలికే నాయకుడిగా అభివర్ణిస్తూ ఆయన సేవలను కొనియాడారు. గౌడ సమాజ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని ప్రశంసించారు.
ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు తమ మద్దతు తెలిపారు.

## సమయ పాలన పాటించని- సంగెశీ ఎంపీడీఓ



సంగెశీ/సామాజిక తెలంగాణ న్యూస్/ మార్చ్ 25 మండల గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషించాల్సిన మండల అభివృద్ధి అధికారి ఎంపీడీఓ సమయ పాలన పాటించకపోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. కార్యాలయానికి తరచూ ఆలస్యంగా రావడం, ప్రజల సమస్యలను వినడంలో నిర్లక్ష్యం చూపడం వంటి అంశాలపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రోజు ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సిన కార్యాలయం అనేక సార్లు ఆలస్యంగా తెరుచుకుంటోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో పింఛన్లు, రేషన్, ఉపాధి హామీ పథకాలవంటి సేవల కోసం వచ్చిన ప్రజలు గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందని తెలిపారు. గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు కూడా ఎంపిడిఓ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనులు ఆలస్యమవుతున్నాయని, ఫైళ్ల క్లియరెన్స్‌లో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోవాలని, సమయ పాలన పాటించేలా కట్టుదిట్టమైన చర్యలు అవసరమని ప్రజలు కోరుతున్నారు.

# టీబీ రహిత జిల్లాయే లక్ష్యం

**. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డిలో అవగాహన ర్యాలీతో 100 రోజుల »TB ముక్త్ భారత్ అభియాన్ జ2.0' ప్రారంభం**



సామాజిక తెలంగాణ ప్రతినిధి ప్రేమ్ :- సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి టీబీ రహిత తెలంగాణ సాధనలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పిలుపు నిచ్చారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి సబ్ సెంటర్ వద్ద మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రావీణ్య జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించడంతో పాటుప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 100 రోజుల ఏదీ ముక్త్ భారత్ అభియాన్ జ2.0' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, టీబీ వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని, ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా దీన్ని నిర్మూలించడం సాధ్యమని తెలిపారు. “టీబీ ముక్త్ భారత్” లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాయని పేర్కొన్నారు. జిల్లాలో మే 15 వరకు 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో టీబీ అధికంగా ఉన్న ప్రాంతాలను ఇప్పటికే గుర్తించి, ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో ఇంటింటికీ సర్వేలు నిర్వహించి 14 సంవత్సరాల పైబడిన వారితో పాటు గర్భిణీలు, రక్తహీనతతో బాధపడుతున్న మహిళలకు ప్రత్యేకంగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆధునిక సాంకేతికతతో కూడిన మొబైల్ ఎక్స్-రే యంత్రాల ద్వారా వెంటనే ఫలితాలు అందజేసి, అవసరమైన వారికి తక్షణమే చికిత్స, ఉచిత మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. టీబీ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలని, నిర్లక్ష్యం చేయకుండా పూర్తి స్థాయి చికిత్స తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని టీబీ నివారణపై నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వసంత్ రావు, జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి డాక్టర్ అరుణకుమారి, వైద్య సిబ్బంది, కళాశాలల విద్యార్థులు, ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమం తర్వాతనే సాగునీటి ప్రాజెక్టులకు మోక్షం

**జూరాల ప్రాజెక్టు ఆయకట్టుకు క్రాఫ్ హాలిడే**

**పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఆయకట్టుకు సాగునీటితో జలకళ**

**-మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పరిధిలోని గుడిపల్లి రిజర్వాయర్ ను రైతులతో కలిసి సందర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ మార్చి (24): కల్వకుర్తి పరిధిలో పంటలకు మరో నలభై ఐదు రోజులు నీళ్లు ఇవ్వాల్సి ఉంటుందని శ్రీశైలం నీటిని చుక్క చుక్క సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం రేవల్లి మండలంలోని గౌరిదేవిపల్లి దగ్గర ఉన్న కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును సందర్శించారు. అన్ని ప్రాంతాలకు సమానంగా నీళు ౖ ఇవ్వాలన్నారు. కల్వకుర్తి మోటర్ లతో 240 రోజులపాటు నీటిని పంపింగ్ చేయొచ్చున్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ను అదే లెవెల్ లో చేపట్టినమన్నారు. శ్రీశైలం లో బురద వచ్చే వరకు నీటిని తోడే అవకాశం ఉంటుందన్నారు. డెడ్ స్టోరేజ్ వరకు నీటిని పంపింగ్ చేయవచ్చున్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ జూరాల వద్ద చేపడితే నీటిని పంపింగ్ చేయలేమన్నారు. శ్రీశైలం నుండి నలభై ఐదు రోజుల్లో తొంబై టీ ఏం సి లు ఎత్తి పోయవచ్చున్నారు.
నీళ్ళు లేని చోట పాలమూరు సోర్స్ పెట్టమని అంటారన్నారు. నీళ్ళు వున్న శ్రీశైలం ను ఆంధ్రాకు ధార దత్తం చేయడానికి అలా మాట్లాడుతారన్నారు. కల్వకుర్తి పంపింగ్ ఇవాల్టి కి కొనసాగుతుందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ నుండి కూడా మార్చి ఆఖరు వరకు పంపింగ్ చేయొచ్చున్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ను పడావు పెట్టిందన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడం లక్ష్యంగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు శ్రీకారమన్నారు. మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ అసంపూర్తిగా ఉన్న కె.ఎల్. ఐ ప్రాజెక్ట్ పథకానికి 3వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఎలక్ట్రో మెకానికల్ వర్క్స్ టన్నులు,కాల్వలు,పవర్ లైన్స్,సర్జుపుల్,పంపు హౌజులు,మోటార్స్ పూర్తి చేసి 4లక్షల ఎకరాలకు సాగు నీళ్లు మరియు కాల్వల ద్వారా,భూగర్భ జలాలు ద్వారా మరో లక్ష ఎకరాలకు మొత్తం 5లక్షల ఎకరాలకు సాగు నీళ్లు అందించారని అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో మిగిలిన 35లక్షల ఎకరాల కు సాగు నీళు అందించి రైతులను రాజులను చేయాలన్న సంకల్పంతో కె.సి.ఆర్ గారు నీటి లభ్యత ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు దగ్గర పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని నిరంజన్ రెడ్డి అన్నారు. 90శాతం పూర్తి అయిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును తట్టెడు మట్టి తీయకుండా పడావు పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని విమర్శించారు. 27వేల ఎకరాల భూసేకరణ జరిపి 32వేలకోట్ల ఖర్చు చేసి 27వేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లించి నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. కేవలం 1000కోట్లు ఖర్చు చేసి 10శాతం పనులు పూర్తి చేయకుండా కాంగ్రెస్ నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. పాలమూరు బిడ్డగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పడావు పట్టడమే కాకుండా రేవంత్ దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. నీటి లభ్యత లేని జూరాల దగ్గర పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం చేయాలని చెప్పడం రైతులను మోసం చేయడం కోసమేన్నారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్,నందిమల్ల అశోక్, తిరుపతయ్య యాదవ్, బాలరాజు, శేఖర్,మన్యం నాయక్, రాజేష్ గౌడ్,ఎద్దుల గోపాల్,కాశీనాథ్ వడ్డే గోపాల్, జహంగీర్,అల్తాఫ్,బాబు,భీమయ్య,సురేందర్ రెడ్డి,శివరామ్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,రఘుపతి రెడ్డి,వనం రాములు, పృథ్వీ రాజ్,వేణు యాదవ్, మాణిక్యం, ధర్మా నాయక్, మురళీ సాగర్,ప్రేమ్ నాథ్ రెడ్డి, అలీమ్,ముని,సుబ్బు,రాజుసూర్యవంశం.గిరి,ఇమ్రాన్,హేమంత్ ముదిరాజ్,స్వాతి హరిబాబు,బాబు నాయక్, తదితరులు ఉన్నారు

## బెజ్జల లో భద్రాద్రి రామయ్య కళ్యాణ తలంబ్రాలు సిద్ధం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 24,( సామాజిక తెలంగాణ),: జైపూర్ మండలం బెజ్జాల గ్రామంలోని స్థానిక హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో మంగళవారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భద్రాచల శ్రీ సీతారాముల కల్యాణోత్సవం కోసం భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో గోటి తలంబ్రాలను సిద్ధం చేశారు.?ఈ విశేష కార్యక్రమంలో గ్రామ సర్పంచి వేముల స్రవంతి ఆధ్వర్యంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తలంబ్రాల తయారీని విజయవంతం చేశారు. యంత్రాల సహాయం లేకుండా, కేవలం చేతి గోళ్లతో వడ్లను వలిచి బియ్యాన్ని సేకరించే ఈ పవిత్ర కార్యం భక్తులందరినీ అలరించింది.?ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. భద్రాద్రి రామయ్య కల్యాణం కోసం తమ చేతులతో తలంబ్రాలు సిద్ధం చేయడం పూర్వజన్మ సుకృతమని, ఈ కార్యక్రమంలో పాల్గొనడం తమ అదృష్టంగా భావిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, సీతారాముల కృప అందరిపై ఉండాలని భక్తులు ప్రార్థించారు.